# పౌలు యొక్క చెరసాల పత్రికలు

## రెండవ పాఠము

## పౌలు మరియు కొలస్సయులకు వ్రాసిన పత్రిక

Manuscript

thirdmill
Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీలలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాటశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# విషయ సూచిక


ఉపోద్ఘాతము ........ 1

నేపథ్యము ........ 2

**సంబంధాలు** ........ 2

సంఘము ........ 2

వ్యక్తులు ........ 4

**కొలస్సీలోని సమస్యలు** ........ 6

గ్రీకు తత్వశాస్త్రము ........ 6

యూదుల ధర్మశాస్త్రము ........ 9

ఆత్మీయ జీవులు ........ 11

ఆకృతి & విషయ సూచిక ........ 16

**అభివందనం (1:1-2)** ........ 16

**ప్రోత్సాహములు (1:3-14)** ........ 17

**చివరి శుభవచనాలు (4:7-18)** ........ 17

**క్రైస్తవ్యము యొక్క శ్రేష్ఠత్వము (1:15–4:6)** ........ 18

క్రీస్తు యొక్క శ్రేష్ఠత్వము (1:15-20) ........ 18

క్రీస్తు పరిచారకుల యొక్క శ్రేష్ఠత్వము (1:21-2:5) ........ 24

క్రీస్తులో రక్షణ యొక్క శ్రేష్ఠత్వము (2:6-23) ........ 27

క్రైస్తవ జీవనము యొక్క శ్రేష్ఠత్వము (3:1-4:6) ........ 30

ఆధునిక అనువర్తనము ........ 33

**క్రీస్తుకు విధేయత** ........ 33

**ఆత్మీయ దృష్టి** ........ 36

ముగింపు ........ 40





వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# పౌలు యొక్క చెరసాల పత్రికలు

రెండవ పాఠము

పౌలు మరియు కొలస్సయులకు వ్రాసిన పత్రిక

## ఉపోద్ఘాతము

మార్క్ ట్వేన్ అను అమెరికా రచయిత వ్రాసిన "ది ప్రిన్స్ అండ్ ది పాపర్" అను ప్రసిద్ధిగాంచిన ఒక కథ ఉన్నది. ఈ కథలో, ఒక యువరాజు తన కోటలోనికి ఒక బిచ్చగాడిని ఆహ్వానిస్తాడు మరియు వినోదము కొరకు, వారు తమ దుస్తులను మార్చుకుంటారు. కథ కొనసాగుతుండగా, బిచ్చగాడు యువరాజుగా భావింపబడి, కోటలోనే ఉంటూ, యువరాజు జీవితాన్ని గడుపుతాడు. అయితే, యువరాజు బిచ్చగానిగా భావింపబడి కోటలో నుండి వెలుపలకు నెట్టివేయబడతాడు. ఇప్పుడు, కోటలో నుండి వెలుపలకు నెట్టివేయబడతానని యువరాజు ముందుగానే గ్రహించియుంటే, బిచ్చగాడితో దుస్తులు మార్చుకోడానికి ఖచ్చితంగా అంగీకరించేవాడు కాదు. ఇటువంటి సరళమైన సరదాలో పాల్గొని అంత కోల్పోవడం వెలకట్టలేని విషయం.

మొదటి శాతాబ్దపు కొలస్సీ పట్టణములోని పరిస్థితి ఒక విధంగా "ది ప్రిన్స్ అండ్ ది పాపర్" అను ఈ కథను పోలి ఉంది. కొలస్సీ పట్టణములోని క్రైస్తవులు అన్యమత ఆరాధన కొరకు క్రీస్తులో వారు కలిగియున్న గొప్ప హక్కులను మార్పిడి చేసుకొనునట్లు శోధించబడ్డారు. కాబట్టి, అందరికి రాజుయైన క్రీస్తునందు వారు అనుభవించిన అమోఘమైన ధనమును మరియు రాజరిక ధన్యతలను గూర్చి కొలస్సీ పట్టణ విశ్వాసులకు జ్ఞాపకము చేయుటకు పౌలు ఒక పత్రికను వ్రాశాడు. మరియు విగ్రహారాధన వలన కలుగుతాయని వారు ఆశించు లాభములకు ప్రతిగా ఈ ఆశీర్వాదములను విడిచిపెట్టుట తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది అని అతడు వారిని హెచ్చరించాడు.

*పౌలు యొక్క చెరసాల పత్రికలు* అను మన పాఠ్యక్రమములో ఇది రెండవ పాఠము. మరియు దీనికి మనము "పౌలు మరియు కొలస్సయులకు వ్రాసిన పత్రిక" అని పేరు పెట్టాము. ఈ పాఠంలో పౌలు కొలస్సయులకు వ్రాసిన ప్రామాణిక పత్రికను మనం అధ్యయనం చేస్తాము. మనము చూడబోవుచున్నట్లు, పౌలు చెరసాలలో ఉన్నప్పుడు, తక్కువ ఆత్మీయ జీవులను క్రైస్తవ ఆరాధనలో గౌరవించాలని తెలిపిన అబద్ధ బోధలకు స్పందనగా అతడు కొలస్సీ సంఘమునకు వ్రాశాడు. పౌలు మరియు కొలస్సయులకు వ్రాసిన పత్రిక పై మన అధ్యయనం మూడు భాగాలుగా విభజించబడుతుంది: మొదటిగా, పౌలు కొలస్సయులకు వ్రాసిన పత్రిక యొక్క నేపథ్యమును పరిశీలన చేద్దాము. రెండవదిగా, కొలస్సయులకు వ్రాసిన పత్రిక యొక్క ఆకృతి మరియు విషయ సూచికను పరిశీలన చేద్దాము. మరియు మూడవదిగా, దాని ఆధునిక అనువర్తనము మీద దృష్టిపెడదాము. పౌలు కొలస్సయులకు వ్రాసిన పత్రిక యొక్క నేపథ్యమును మొదటిగా పరిశీలన చేద్దాము.

# నేపథ్యము

పౌలు, యేసుక్రీస్తు యొక్క అపొస్తలుడు, మరియు పత్రికలు వ్రాయుట క్రీస్తు ప్రతినిధిగా అతని అధికారిక పరిచర్యలో ఒక భాగంగా ఉంది. కాబట్టి, పౌలు పత్రికలు కేవలం అధికారికమైన బోధనల సేకరణలు మాత్రమే కాదు. బదులుగా, అవి వ్యక్తిగతమైనవి మరియు కాపరి గుణముగలవి, అవి సంఘముల పట్ల మరియు పాఠకుల పట్ల అతడు కలిగియున్న ప్రేమ మరియు శ్రద్ధ ద్వారా ప్రేరేపించబడినవిగా ఉన్నాయి. ఈ భావనలో, పౌలు పత్రికలు "సందర్భోచితమైనవి"గా కూడా ఉన్నాయి. అనగా, ఒక నిర్దిష్టమైన సమయంలో, నిర్దిష్టమైన స్థలములో, నిర్దిష్టమైన విషయాలను గూర్చి చర్చించుట కొరకు అవి వ్రాయబడినవి. కాబట్టి, పౌలు కొలస్సయులకు వ్రాసిన పత్రికను మనం అధ్యయనం చేయుచుండగా, ఈ పత్రికను వ్రాయుటకు పౌలును ప్రేరేపించిన సందర్భమును గూర్చి తెలుసుకోవడం చాలా ప్రాముఖ్యం. మనము ఈ విధమైన ప్రశ్నలను అడగాలి: ""కొలస్సయులు ఎలాంటి సమస్యలను ఎదుర్కొన్నారు?" మరియు "వారికి వ్రాయునట్లు పౌలును ఏమి పురికొల్పింది?"

పౌలు కొలస్సయులకు వ్రాసిన పత్రిక యొక్క నేపథ్యమును రెండు దిశల్లో పరిశీలన చేద్దాము: మొదటిగా, కొలస్సీ సంఘముతో మరియు సంఘములోని వ్యక్తులతో అతనికున్న సంబంధమును గూర్చి కొన్ని విషయాలను ప్రస్తావించుదాము. మరియు రెండవదిగా, కొలస్సీలో పౌలుకు ఆందోళన కలిగించిన కొన్ని సమస్యలను గూర్చి మనం పరిశీలన చేద్దాము. కొలస్సయులతో పౌలు కలిగియున్న సంబంధాలను గూర్చి చర్చిస్తూ ఆరంభించుదాము.

## సంబంధాలు

ప్రతి కొలస్సీ క్రైస్తవునితో పౌలుకు ఒకే విధమైన సంబంధము లేదు, కాబట్టి మొదటిగా సంఘముతో అతడు కలిగియున్న సంబంధమును, తరువాత, నిర్దిష్ట వ్యక్తులతో అతడు కలిగియున్న సంబంధమును పరిశీలన చేద్దాము. కొలస్సీ సంఘముతో అతడు కలిగియున్న సంబంధము మొదటిగా పరిశీలిద్దాము.

### సంఘము

కొలస్సీ పట్టణము ఆసియలోని రోమా ప్రాంతములోని ఫ్రుగియ అనే ప్రాంతములో ఉంది. ఇది పెద్ద మరియు జనాదరణ పొందిన పట్టణమైన లవొదికయకు తూర్పున లైకస్ లోయలో ఉంది. కొలస్సీ పట్టణము చిన్నదిగాను, ఆనాటి రాజకీయ, ఆర్థిక ప్రమాణాల ప్రకారం, పౌలు యొక్క ప్రామాణిక పత్రికలు అందుకోవడానికి అది తక్కువ ప్రాముఖ్యత గల పట్టణముగా ఉంది. పౌలు, కొలస్సీ సంఘమును ఎన్నడూ దర్శించలేదు, అయినప్పటికీ అతడు దాని యెడల లోతైన శ్రద్ధ చూపించాడు. కొలస్సయులకు 2:1లో అతని మాటలను వినండి:

> మీ కొరకును, లవొదికయ వారి కొరకును, శరీర రీతిగా నా ముఖము చూడనివారందరికొరకును నేను ఎంతగా పోరాడుచున్నానో మీరు తెలిసికొనగోరుచున్నాను (కొలస్సయులకు 2:1).

ఇప్పుడు, పౌలు తన యొక్క రెండవ మరియు మూడవ మిషనరీ యాత్రలో ఫ్రుగియ గుండా ప్రయాణం చేశాడు, కాని కొన్ని కారణముల వలన కొలస్సీ సంఘమును దర్శించలేకపోయాడు. బహుశా, కొలస్సీ పట్టణములో సంఘము స్థాపించబడక మునుపే అతడు అక్కడకు వెళ్లియుండవచ్చు. లేక అతడు పట్టణమును దర్శించినప్పుడు, దానిలోని క్రీస్తు అనుచరులను కలుసుకొనే అవకాశము దొరికియుండకపోవచ్చు. అతడు అసలు కొలస్సీ పట్టణమునే దర్శించలేదు అనే విషయం కూడా సాధ్యమే. ఏదేమైనా, ఈ విశ్వాసులలో చాలామందిని వ్యక్తిగతంగా పౌలు యెరిగి యుండలేదు.

అయినప్పటికీ, పౌలు వారికి వ్రాసిన పత్రికలో నుండి అదే విధంగా కొలస్సీలో నివసించిన ఫిలేమోనుకు వ్రాసిన పత్రికలో నుండి కొలస్సయులతో అతడు కలిగియున్న సంబంధమును గూర్చి కొన్ని విషయాలు మనం నేర్చుకోగలుగుతాము. మొదటిగా, తన యొక్క కొలస్సీ స్నేహితులైన ఎపఫ్రా, ఫిలేమోను, ఒనేసిము మరియు తన సందేశకుడైన తుకికు వంటి ప్రతినిధుల ద్వారా కొలస్సయులతో పరోక్ష సంబంధం కలిగియున్నాడని మనం చదువుతాము. రెండవదిగా, వారు ముఖాముఖిగా కలుసుకోనప్పటికీ, పౌలు మరియు కొలస్సయులు ఒకరితో ఒకరు సంభాషించుకున్నారు. ఉదాహరణకు, ఎపఫ్రా కొలస్సయుల యొక్క నివేదనలను పౌలు యొద్దకు తీసుకువచ్చాడు. మరియు పౌలు కొలస్సీలోని సంఘముకు కనీసం ఒక పత్రికను పంపించాడు, అదేదనగా కొలస్సయులకు వ్రాసిన క్రొత్త నిబంధన పత్రిక. మూడవదిగా, పౌలు మరియు కొలస్సయులు ఒకరికొకరు పరిచర్య చేసుకున్నారు. ఉదాహరణకు, పౌలు వారి పక్షమున చెరసాలలో శ్రమనొందుటతో పాటుగా, కొలస్సయుల కొరకు ప్రత్యేకంగా ప్రార్థించాడు. కొలస్సయులకు 1:9లో అతడు ఈ విధంగా వ్రాశాడు:

> అందుచేత ఈ సంగతి వినిన నాటనుండి మేమును మీ నిమిత్తము ప్రార్థన చేయుట మానక, మీరు సంపూర్ణ జ్ఞానమును ఆత్మ సంబంధమైన వివేకముగనులవారును, ఆయన చిత్తమును పూర్ణముగా గ్రహించవలెనని, దేవుని బతిమాలు చున్నాము (కొలస్సయులకు 1:9).

పౌలు నిరంతరం కొలస్సయుల కొరకు ప్రత్యేకంగా ప్రార్థిస్తూ, వారికి ప్రయోజనం కలిగించే ఆశీర్వాదముల నిమిత్తం దేవుని బతిమాలాడు.

కొలస్సయులు కూడా పౌలుకు పరిచర్య చేశారు. పౌలు చెరసాలలో ఉన్నప్పుడు కొలస్సీవారైన ఎపఫ్రా మరియు ఒనేసిము అతనిని దర్శించారు అని పౌలు కొలస్సయులకు మరియు ఫిలేమోనుకు వ్రాసిన పత్రికల ద్వారా మనం చదువుతాము. మరియు కొలస్సయులు, పౌలు యొద్దకు సందేశకులను పంపించారు గనుక వారు అతని నిమిత్తము కూడా ప్రార్థించారు అని భావించుట సమంజసమే. సంకుచితంగా చెప్పాలంటే, పౌలు చాలామంది కొలస్సయులను వ్యక్తిగతంగా యెరగనప్పటికీ, వారు

ఒకరికొకరు ఆప్యాయత మరియు అనుబంధాన్ని పంచుకున్నారు, వారి సంబంధాన్ని ధృడపరచుకున్నారు.

> మీరు కొలస్సీ పత్రికను చదువుట ఆరంభించినప్పుడు, అతడు వారి యెడల కలిగియున్న ప్రేమ వెంటనే స్పష్టమవుతుంది. ఇప్పుడు, అతడు వారిని గూర్చి అనేక విషయములు విన్నాడు, కొన్ని సమస్యాత్మకమైన విషయములు, అతడు పత్రికలో తరువాత సంబోధించిన సమస్యల నుండి దీనిని మనము తెలుసుకోవచ్చు. అయితే ... అతడు వారి ఓరిమి, వారి నిజాయితీ మరియు విశ్వాసములో ఎదుగుదలను బట్టి కృతజ్ఞతలు తెలిపాడు, మరియు తరువాత వారు ఓరిమిని మరియు సహనమును కొనసాగించాలని వారి కొరకు ప్రార్థించాడు. తరువాత, అతడు మరియు వారు సువార్త శక్తిలో పాలుపంచుకొనుచున్నారు మరియు దేవుడు వారిని చీకటి రాజ్యములో నుండి వెలుగు రాజ్యములోనికి నడిపించాడు అను నిశ్చయతను తెలుపుతూ ఆ అభివాదము ముగుస్తుంది. అతడు అక్కడ రెండు సార్లు "మన" అను పదమును ఉపయోగిస్తాడు. కాబట్టి, అతడు సమస్యలను గూర్చి మాట్లాడుట ఆరంభించుటకు ముందే, వారిని స్తుతిస్తాడు మరియు వారి కొరకు ప్రార్థిస్తాడు. కాబట్టి, వారి యెడల అతడు కలిగియుండిన గొప్ప ఆప్యాయతతో పౌలు వారితో మాట్లాడుతున్నాడు అని స్పష్టమవుతుంది. మరియు నేడు సంఘములో మనము సమస్యలను పరిష్కరించుటకు, మరియు సమస్యలను మనము పంచుకొను ప్రేమ మరియు ఒకరి యెడల ఒకరు కలిగియుండు సమర్పణ దృష్ట్యా పరిష్కరించాలి అనుటకు ఇది మంచి మాదిరిగా ఉన్నది.
>
> — రెవ. మైఖేల్ గ్లోడో

కొలస్సీ సంఘముతో పౌలు యొక్క సంబంధ స్వభావాన్ని పరిశీలించాము గనుక, కొలస్సీ సంఘములోని నిర్దిష్ట వ్యక్తులతో అతనికున్న సంబంధమును ఇప్పుడు పరిశీలిద్దాము.

## వ్యక్తులు

కొలస్సీలో పౌలుకు అనేకమంది స్నేహితులు ఉన్నారు. వీరు అతనితో పరిచయమున్న వ్యక్తులు మాత్రమే కాదుగాని వ్యక్తిగత స్నేహితులు కూడా, వీరిలో చాలామంది పౌలుతో కలసి సువార్త పరిచర్యలో పనిచేశారు. అలాటి ముగ్గురు స్నేహితులు ఫిలేమోను, అప్పియకు, అర్ఖిప్పు అనువారు. ఫిలేమోను 1-2లోని పౌలు మాటలను వినండి, ఇవి ఆ పత్రికకు అభివందనముగా ఉన్నవి:

> మా ప్రియుడును జతపనివాడునైన ఫిలేమోనుకును మన సహోదరియైన అప్ఫియకును, తోడి యోధుడైన అర్ఖిప్పునకును, నీ యింట ఉన్న సంఘమునకును (ఫిలేమోనుకు 1-2).

కనీసం ఫిలేమోను అయినా పౌలుకు సన్నిహిత స్నేహితునిగా ఉన్నాడు. అప్ఫియ అను స్త్రీని గూర్చిన పౌలు ప్రస్తావన, ఆమెను గూర్చి కూడా అతనికి బాగుగా తెలుసు అని సూచిస్తుంది. ఆమె ఫిలేమోను యింట ఉన్న సంఘములో సభ్యురాలు, బహుశా అతని భార్య కావచ్చు అని చాలామంది పండితులు నమ్ముతారు. అర్ఖిప్పు సంఘములో ఒక హోదా ఉన్న వ్యక్తి గనుక, అతనిని గూర్చిన పౌలు పరిచయం గౌరవప్రదంగా ఉంది. అయితే ఆయన కూడా, ఫిలేమోను యింట ఉన్న సంఘములో భాగమని, బహుశా ఆయన కుమారుడు అని చెప్పుట సాధ్యమే.

కొలస్సీ పట్టణములోని పౌలు యొక్క మరొక స్నేహితుడు ఎపఫ్రా. పౌలు ఎపఫ్రాను గూర్చి మా ప్రియుడైన తోడిదాసుడు అని సూచించాడు, మరియు ఎపఫ్రా నమ్మకమైన క్రీస్తు పరిచారకుడు అని చెప్పాడు. పౌలు తన పత్రికను కొలస్సీ సంఘముకు పంపినప్పుడు ఎపఫ్రా అతనితో కూడా చెరసాలలో ఉన్నాడు. పౌలు స్నేహితుడైన ఒనేసిము కూడా కొలస్సీ పట్టణస్తుడే. ఒనేసిము ఒక బానిస, ఇతడు ఫిలేమోను నుండి పారిపోయిన తరువాత పౌలు కొరకు వెదకాడు మరియు చెరసాలలో పౌలుకు పరిచర్య చేస్తూ జీవితాన్ని గడిపాడు.

పౌలు స్నేహితులు చాలామంది ఫిలేమోనుతో ఏదొక విధంగా సంబంధం కలిగియున్నట్లు కనిపిస్తుంది. అయితే, వారు ఒకరితో ఒకరు కలిగియున్న సంబంధాలు ఏమైనప్పటికీ, పౌలు కొలస్సీ సంఘముతో కలిగియున్న సంబంధము కంటే ఈ స్నేహితులతో కలిగియున్న సంబంధమే సన్నిహితమైనది అని స్పష్టమౌతుంది. అయితే అతడు కొలస్సయులకు వ్రాసిన పత్రిక చూపినట్లుగా, ఈ స్నేహితులతో అతనికున్న సంబంధాలు కొలస్సీలో ఉన్న విశ్వాసులందరి యెడల ప్రేమను పెంచాయి అని స్పష్టమౌతుంది. కాబట్టి, సాధారణముగా మాట్లాడితే, కొలస్సీ సంఘముతో పౌలు చాలా తక్కువ వ్యక్తిగత సంబంధము కలిగియున్నాడు, కాని దానిలోని అనేకమంది సభ్యులను గూర్చి అతడు చాలా లోతుగా మరియు వ్యక్తిగతముగా ఆలోచించాడు. మరియు వారితో అతడు కలిగియున్న లోతైన స్నేహముల వలన వారి సంఘము కొరకు అతడు బలమైన భావనలు కలిగియున్నాడు.

కొలస్సయులతో సాధారణముగా మరియు విశేషముగా కొందరి వ్యక్తులతో పౌలు సంబంధముల నేపథ్యమును ఇప్పటి వరకు పరిశీలన చేశాము కాబట్టి, ఇప్పుడు పౌలుకు ఆందోళన చెందించిన కొలస్సయలోని కొన్ని సమస్యలను చూచుటకు సిద్ధముగా ఉన్నాము. కొలస్సయులు ఎలాంటి సమస్యలను ఎదుర్కొన్నారు? చెరసాల నుండి పత్రిక వ్రాయడానికి పౌలును ఏమి ప్రేరేపించినది?

## కొలస్సీలోని సమస్యలు

పౌలు చెరసాలలో ఉన్నప్పుడు, కొలస్సీ పట్టణస్థుడైన ఎపఫ్రా అను వ్యక్తి అతనిని సందర్శించాడు. మరియు కొలస్సీ పట్టణములోని సంఘముతో సహా లైకస్ లోయలోని సంఘాలకు అపాయముగా మారిన కొన్ని అబద్ధ బోధలను గూర్చి ఎపఫ్రా పౌలుతో చెప్పాడు. కాబట్టి, ఈ అబద్ధ బోధనల నుండి సంఘమును కాపాడుటకు, పౌలు కొలస్సయులకు పత్రికను వ్రాశాడు.

కొలస్సీలో ఉన్న అబద్ధ బోధలన్నిటి గూర్చి మనకు వివరములన్నీ తెలియవుగాని, పౌలు పత్రిక అనేక విషయములను తెలియజేస్తుంది. మొదటిగా, కొలస్సీ సంఘములోని అబద్ధ బోధన క్రైస్తవ్యమును గ్రీకు తత్వశాస్త్రముతో మిళితం చేసినట్లు కనిపిస్తుంది. రెండవదిగా, అది ఎక్కువగా యూదుల ధర్మశాస్త్రము మీద ఆధారితమైనది. మూడవదిగా, పూజించవలసిన మరియు శాతింపజేయవలసిన అనేక ఆత్మీయ జీవులు ఉన్నాయని అది ఉద్ఘాటించింది. గ్రీకు తత్వశాస్త్రముకు సంబంధించిన ఈ బోధనలోని అంశాలను మొదటిగా చూద్దాము.

### గ్రీకు తత్వశాస్త్రము

మొదటి శతాబ్దపు మధ్యదర ప్రపంచములో, మతపరమైన మరియు జ్ఞానసంబంధమైన ఆలోచన మధ్య పెద్ద తేడా ఉండేది కాదు. తత్ఫలితంగా, "తత్వశాస్త్రము" అను పదం సాధారణంగా క్షుద్ర మతాలకు, ప్రత్యేకంగా మతపరమైన సాంప్రదాయాల మీద ఆధారపడిన వాటికి అనువర్తించబడినది. చాలాసార్లు, ఈ సాంప్రదాయాలు ప్రత్యేకమైన మర్మాలు మరియు ఆచారాలను అదే విధంగా రహస్య జ్ఞానం మరియు వివేకమును కలిగియుండేవి. విచారకరంగా, ఈ క్షుద్ర తత్వశాస్త్రాలలో కొన్ని కొలస్సీ సంఘములోనికి ప్రవేశించాయి.

కొలస్సీ. 2:1-4లో ఇట్టి క్షుద్ర తత్వశాస్త్రములను బట్టి పౌలు చెందిన ఆందోళనను మనము చూడవచ్చు:

> ... సంపూర్ణ గ్రహింపుయొక్క సకలైశ్వర్యము కలిగినవారై, దేవుని మర్మమైయున్న క్రీస్తును, స్పష్టముగా తెలిసికొన్నవారై, తమ హృదయములలో ఆదరణపొందవలెనని వారందరి కొరకు పోరాడుచున్నాను. బుద్ధి జ్ఞానముల సర్వ సంపదలు ఆయనయందే గుప్తములైయున్నవి. ఎవడైనను చక్కని మాటలచేత మిమ్మును మోసపరచకుండునట్లు ఈ సంగతి చెప్పుచున్నాను (కొలస్సయులకు 2:1-4).

కొలస్సయులు మర్మమును, బుద్ధి మరియు జ్ఞానమును, విలువగా భావించారని ఇక్కడ పౌలు మాటలు సూచిస్తున్నాయి, ఇవన్నీ గ్రీకు తత్వశాస్త్రం మరియు మతముకు సాధరణంగా విలువైనవిగా ఉన్నాయి. కాబట్టి, కొలస్సీ సంఘములో ఈ విలువలను ప్రకటించుచున్న అబద్ధ బోధకుల వాదనలకు ప్రతిస్పందనగా, నిజమైన మర్మము, బుద్ధి మరియు జ్ఞానము అన్యమతాలలో కాక క్రీస్తులోనే

కనిపిస్తాయని పౌలు ఉద్ఘాటించాడు. తరువాత, కొలస్సయులకు 2:8లో, అన్యమత తత్వ్వజ్ఞానమును తన గురి అని పౌలు స్పష్టంగా గుర్తించాడు మరియు దానిని అనిశ్చితపరంగా ఖండించాడు:

> ఆయనను అనుసరింపక మనుష్యుల పారంపర్యాచారమును, అనగా ఈ లోకసంబంధమైన మూలపాఠములను అనుసరించి మోసకరమైన నిరర్థక తత్వ్వజ్ఞానముచేత మిమ్మును చెరపట్టుకొని పోవువాడెవడైన ఉండునేమో అని జాగ్రత్తగా ఉండుడి (కొలస్సయులకు 2:8).

ఇక్కడ, పౌలు అబద్ధ బోధను "మోసకరమైన నిరర్థక తత్వ్వజ్ఞానము" అని పిలచాడు. మనము చూచినట్లుగా, సాధారణ గ్రీకు వాడుకలో తత్వశాస్త్రం అను పదం సాంప్రదాయాల మీద ఆధారమైన మతపరమైన ఊహలను సూచిస్తుంది, కాని సంపూర్ణ మేధోపరమైన లేదా హేతుబద్ధమైన అధ్యయనమును కాదు. కొలస్సీ పట్టణములోని అబద్ధ బోధకులు గ్రీకు మతము మరియు క్షుద్ర మార్మికవాదము మీద ఆధారితమైన నమ్మకాలకు మరియు ఆచారాలకు ఆకర్షితులైయ్యారని ఈ వచనాలు బలముగా సూచిస్తున్నాయి. వారు సంఘములో అమోదం పొందడానికి, బహుశా క్రైస్తవ్యములోని కొన్ని మూలపాఠములను అంగీకరించారు. అయితే వారు స్పష్టంగా అపొస్తలులు బోధించినట్లుగా క్రైస్తవ్యమును హత్తుకోలేదు, లేకపోతే వారి వ్యవస్థకు ఆధారముగా క్షుద్ర సాంప్రదాయముల మీద ఆధారపడేవారు కాదు.

> కొలస్సీ. 2:8లో, పౌలు సాధరణంగా తత్వశాస్త్రమును వ్యతిరేకించుచున్నాడు అనిపిస్తుంది, కాని ఇక్కడ చేయబడిన వ్యాఖ్య యొక్క అర్థము అది కాదు. "తత్వశాస్త్రముతో జాగ్రత్తపడుడి" అని అతడు చెప్పుట లేదుగాని "ఆ తత్వముతో" జాగ్రత్త వహించుడి అని చెబుతున్నాడు; అనగా, కొలస్సయులు నివారించవలసిన ఒక ప్రత్యేకమైన తత్వశాస్త్రమును గూర్చి అతడు మాట్లాడుచున్నాడు. మరియు ఈ తత్వమునే పండితులు కొలస్సీ అబద్ధ బోధ అని పిలుస్తారు, ఈ అబద్ధ బోధ కొలస్సీ పత్రికలో కనిపిస్తుంది మరియు పౌలు దీనిని ఖండించుచున్నాడు. ఈ అబద్ధ బోధలో, కొలస్సయులు క్రీస్తును దేవునితో సహవాసమునకు మార్గముగా, లేక దేవునితో సరియైన సంబంధమును కలిగియుండుటకు మార్గముగా తక్కువ చేసి, ఆయనకు బదులుగా ఆత్మీయ శక్తులకు, ఆచార అలవాట్లకు ... బహుశా మార్మిక అనుభవాలకు ఎక్కువ స్థాయినిచ్చారు. కాబట్టి, పౌలు "ఆ తత్వ్వజ్ఞానముతో జాగ్రత్తపడుడి" అని చెప్పినప్పుడు, అతడు "క్రీస్తును చిన్నబుచ్చు విషయముల" నుండి జాగ్రత్తపడుడి అని చెప్పుచుండవచ్చు. యేసు సమస్త అధికారమునకు మరియు పరిపాలనకు శిరస్సు అయ్యున్నాడు. మీకు దేవుడు కావాలనుకుంటే, మీరు యేసును పొందుకోవాలి. కాబట్టి, ఆయన నుండి మీ దృష్టిని మళ్లించు విషయములతో జాగ్రత్త.

— డా. అలెన్ హల్ట్బెర్గ్

కొలస్సీ సంఘములో అబద్ధ బోధకులు వాదించిన అన్యమత తత్వజ్ఞానములో సన్యాసత్వ (మునివృత్తి) అంశాలు కూడా ఉన్నాయి. సన్యాసం అనగా:

**శారీరక ఆనందమును నివారించుటకు సరికాని మార్గము అని అర్థం.**

సుఖము అనైతికమైనది అనే తప్పు ఆలోచన మీద ఇది ఆధారితమైనది, మరియు కొన్నిసార్లు శరీరమును గాయపరచుకొనుటకు కూడా ఇది దారితీస్తుంది. కొలస్సయులకు 2:20-23లో పౌలు ఇటువంటి సన్యాసత్వమును ఖండించాడు:

> **మీరు క్రీస్తుతోకూడ లోకము యొక్క మూలపాఠముల విషయమై మృతిపొందినవారైతే ... మనుష్యుల ఆజ్ఞలను పద్ధతులను అనుసరించి "చేత పట్టుకొనవద్దు, రుచిచూడవద్దు, ముట్టవద్దు" అను విధులకు మీరు లోబడనేల? ... అట్టివి స్వేచ్ఛారాధన విషయములోను వినయ విషయములోను, దేహశిక్ష విషయములోను జ్ఞాన రూపకమైనవని యెంచబడుచున్నవేగాని, శరీరేచ్ఛా నిగ్రహ విషయములో ఏమాత్రమును ఎన్నిక చేయదగినవి కావు (కొలస్సయులకు 2:20-23).**

ఈ వాక్యభాగము సూచించుచున్నట్లు, కనీసం రెండు కారణముల వలన పౌలు కొలస్సీలోని సన్యాసుల అలవాట్లను ఖండించాడు. మొదటిగా, వారి సన్యాసము "లోకము యొక్క మూలపాఠముల" మీద ఆధారపడియున్నది. ఈ పాఠంలో తరువాత మనం చూడబోవుచున్నట్లుగా, ఈ భాష ఆత్మీయ జీవులు మరియు దేవాదూత శక్తులను సూచిస్తుంది. రెండవదిగా, "శరీరేచ్ఛానిగ్రహమునకు" ఎలాంటి విలువ లేదు. సన్యాసము పాపమును నిరోధించుటకు ఎవరికీ శక్తిని అనుగ్రహించలేదు కాబట్టి, దాని వలన ప్రయోజనము ఏమియు లేదు. కొలస్సీ విశ్వాసులకు జ్ఞానమును మరియు బలమును అందజేసే సంఘ బోధనలను అబద్ధ బోధకులు గ్రీకు మతపరమైన పారంపర్యాచారములతో మిళితం చేయడానికి ప్రయత్నించారు. అయితే వాస్తవానికి, వారు ప్రతిపాదించిన జ్ఞానము అబద్ధము, మరియు వారి ఆచారములు విలువలేనివి అయ్యున్నవి.

కొలస్సయలో గ్రీకు తత్వశాస్త్రమునకు సంబంధించిన సమస్యలతో పాటు, యూదా ధర్మశాస్త్రము మీద ఆధారపడిన అనేక అలవాట్లను కూడా అబద్ధ బోధకులు ప్రకటించారు. అయితే యూదుల ధర్మశాస్త్రమును వారు అర్థం చేసుకున్న విధానం మరియు వారు ఉపయోగించిన విధానం సాంప్రదాయ యూదా మతముకు మరియు సరైన క్రైస్తవ ఆచారాలకు భిన్నంగా ఉంది.

## యూదుల ధర్మశాస్త్రము

మునుపటి పాఠములో మనము చూసినట్లు, పౌలు మోషే ధర్మశాస్త్రములో ఉన్న విలువలను ఎత్తిపట్టుకున్నాడు. సువార్త నిమిత్తము అనేక సాంప్రదాయ యూదుల పద్ధతులను అంగీకరించడానికి మరియు వాటిలో పాలుపొందడానికి అతడు సుముఖత చూపాడు. కాబట్టి, కొలస్సీలోని అబద్ధ బోధకులు ధర్మశాస్త్రమును ప్రామాణికముగా ఉపయోగించియుంటే, పౌలు వారిని విమర్శించేవాడు కాదు. అబద్ధ బోధకులు యూదుల బోధనలను మరియు పద్ధతులను అవినీతి మార్గాల్లో ఉపయోగించుచున్నారని అతని విమర్శనలు సూచిస్తున్నాయి. కొలస్సయులకు 2:16లో పౌలు అబద్ధ బోధకులు దుర్వినియోగపరచిన అనేక యూదుల పద్ధతులను గూర్చి ప్రస్తావించాడు:

> కాబట్టి అన్నపానముల విషయములోనైనను, పండుగ అమావాస్య విశ్రాంతిదినము అనువాటి విషయములోనైనను, మీకు తీర్పు తీర్చ నెవనికిని అవకాశమియ్యకుడి (కొలస్సయులకు 2:16).

స్పష్టముగా, కొలస్సీలో ఉన్న అబద్ధ బోధకులు పాత నిబంధన ధర్మశాస్త్రమునే మించిన కొన్ని పరంపరలను ఉద్ఘాటించారు. వీటిలో యూదుల క్యాలెండర్ ను ప్రత్యేకముగా అనుసరించుట, మతపరమైన పండుగలు, అమావాస్య వేడుకలు, విశ్రాంతి దినము, అదే విధంగా ఆహార నియమాలు ఉన్నాయి. అయితే మోషే ధర్మశాస్త్రము సూచించిన విధముగా వారు ఈ పాత నిబంధన నియమములను ఆచరించలేదు. అపొస్తలులు వాటిని అనువర్తించిన విధానములో కూడా వాటిని వారు అనువర్తించలేదు. విరుద్ధంగా, వారి ఆచారములు పాత నిబంధన ధర్మశాస్త్రమును వక్రీకరించాయని మరియు వాటిని అనుసరించిన వారి యొక్క శాశ్వత విధిని ప్రమాదంలో పడవేస్తున్నాయని పౌలు ప్రకటించాడు. కొలస్సయులకు 2:17, 18లో అతడు ఇలా వ్రాశాడు:

> ఇవి రాబోవువాటి ఛాయయేగాని నిజ స్వరూపము క్రీస్తులో ఉన్నది. అతి వినయాసక్తుడై దేవదూతారాధనయందు ఇచ్ఛకలిగి ... వాడెవడును మీ బహుమానమును అపహరింపనియ్యకుడి (కొలస్సయులకు 2:17-18).

మోషే ధర్మశాస్త్రము పవిత్ర దినములను దేవదూతారాధనతో కాక దేవుని ఆరాధనతోనే అనుసంధానం చేస్తుంది. మరియు ఇది ఆహార నియమాలను మానవత్వముకు లేదా సన్యాసత్వముకు మాధ్యమంగా చూడలేదు గాని దేవుని ప్రత్యేక ప్రజలుగా ప్రత్యేకముగా ఉండుటకు సూచనగా ఉంది. అయితే, అబద్ధ బోధకులు ఈ నియమాలను కలుషితం చేసి, విగ్రహారాధనలోను మరియు అన్య సన్యాసత్వములోనూ ఉపయోగించారు.

> కొలస్సీలో ఉన్న అబద్ధ బోధకులు యూదా ధర్మశాస్త్రము మరియు సన్యాస ఆచారములలో ఉన్న చిన్న చిన్న విషయముల మీద, అనగా, శరీరమును తిరస్కరించిన లేక శరీరమునకు కొన్ని అందకుండా చేసిన ఆచారముల మీద

> దృష్టిపెట్టిన యూదా న్యాయవాదమును మిళితము చేసి, రక్షణ కొరకు క్రీస్తుతో పాటు ఈ నియమములు మరియు షరతులను పాటించుట కూడా అవసరము అన్నట్లు క్రీస్తునందు విశ్వాసమునకు వీటిని అదనముగా చేర్చారు. మరియు "ఇలా చేయండి" మరియు "ఇలా చేయకండి" అను ఈ పట్టిక, మరియు విశేషముగా శరీరమును తిరస్కరించుట మరియు మిగిలిన సామాన్య విషయములు చట్టవిరుద్ధమైనవి కావు, అను విధముగా అతి-న్యాయవాదమును అబద్ధ బోధకులు ఎక్కువగా బోధించారు.
>
> — డా. రెవ. జిమ్ మాప్లెస్

కొలస్సయులకు 2:11-12లో, పౌలు అబద్ధ బోధకులు దుర్వినియోగం చేసిన యూదుల నియమాల జాబితాలో సున్నతిని కూడా చేర్చాడు.

> మీరును, క్రీస్తు సున్నతియందు, శరీరేచ్ఛలతోకూడిన స్వభావమును విసర్జించి ఆయనయందు చేతులతో చేయబడని సున్నతి పొందితిరి. మీరు బాప్తిస్మమందు ఆయనతోకూడ పాతిపెట్టబడినవారై ... ఆయనతోకూడ లేచితిరి (కొలస్సీ. 2:11-12).

స్పష్టంగా చెప్పాలంటే, కొలస్సీలోని అబద్ధ బోధకులు క్రైస్తవ సున్నతి యొక్క ఒక రకమును చాటుతున్నారు. కాబట్టి, పౌలు కొలస్సయులకు బోధించవలెనని సున్నతిని క్రైస్తవ బాప్తిస్మముతో అనుసంధానపరచి, వారు బాప్తిస్మము పొందారు గనుక సున్నతి పొందవలసిన అవసరత లేదు అని చెప్పాడు.

క్లుప్తంగా, కొలస్సయలో, మోషే ధర్మశాస్త్రమును దూషించుటకు విరోధముగా పౌలు వ్రాశాడు. అతడు స్వయంగా ధర్మశాస్త్రమునకు విరోధముగా వ్రాయలేదు. మరోచోట, మోషే ధర్మశాస్త్రము క్రైస్తవ నైతికతకు మరియు ఆచారముకు సరైన మూలాధారమని మరియు దేవునిని గూర్చి అనేకమైన సత్య విషయాలను ఇది మనకు బోధిస్తుందని పౌలు ధృవీకరించాడు. అయితే ఇక్కడ కొలస్సీలో, అబద్ధ బోధకుల యొక్క నిర్దిష్ట బోధలు మరియు ఆచారములను తిరస్కరించుట మీద దృష్టిపెట్టాడు, మరియు ధర్మశాస్త్రములో ప్రత్యేకమైన నియమాలను వారు పాడుచేసిన విధానమును ఖండించాడు. ఈ భ్రష్టత్వములను సంఘము తిరస్కరించాలని కోరాడు.

యూదుల ధర్మశాస్త్రము మీద ఆధారితమైన ఆచారములను మరియు గ్రీకు తత్వ్యజ్ఞానమును ఉపయోగించుటతో పాటుగా, కొలస్సీలోని అబద్ధ బోధకులు దేవదూతారాధనను ప్రోత్సహించి, ఆ శక్తులను పూజించమని, శాంతింపజేయమని క్రైస్తవులను ప్రేరేపించుచు సమస్యలను సృష్టించారు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిల్ ను thirdmill.org నందు సందర్శించండి.

## ఆత్మీయ జీవులు

కొలస్సీ సంఘము ఆత్మీయ శక్తులను ఆరాధించినది అను విషయమును కనీసం మూడు మార్గాల్లో స్పష్టం చేయవచ్చు: మొదటిగా, దేవదూతారాధనను గూర్చి పౌలు వ్రాశాడు. రెండవదిగా, అధికారులు మరియు పాలకులను గూర్చిన విషయమును అతడు చర్చించాడు. మరియు మూడవదిగా, ఈ లోకసంబంధమైన మూలపాఠములను గూర్చిన సమస్యలను అతడు చర్చించాడు. దేవదూతారాధనను గూర్చిన విషయమును మొదటిగా పరిశీలన చేద్దాము.

**దేవదూతలు.** బైబిలు ప్రకారం, దేవదూతలు దేవుని సేవకులు, మరియు తన సృష్టి కొరకు దేవుడు కలిగియున్న ప్రణాళికలో వారు ఎల్లప్పుడూ ప్రాముఖ్యమైన పాత్రను పోషించారు. దేవుడు వారికి అనేక బాధ్యతలను అప్పగించాడు, ఆత్మ సంబంధమైన యుద్ధము, జాతీయ రాజకీయాలను ప్రభావితం చేయుట, తన ప్రజలకు సందేశము అందించుట, విశ్వాసుల యొక్క భూసంబంధమైన అవసరతలను తీర్చుట. మరియు ఆదిమ సంఘము ఈ పాత్రలను గూర్చిన అవగాహన కలిగియుంది. హెబ్రీయులకు 1:14లో మనము ఇలా చదువుతాము:

> వీరందరు రక్షణయను స్వాస్థ్యము పొందబోవువారికి పరిచారము చేయుటకై పంపబడిన పరిచారకులైన ఆత్మలు కారా? (హెబ్రీయులకు 1:14).

దేవదూతలు నిజముగా "పరిచారము చేయు ఆత్మలు," మరియు వారి యొక్క పరిచారమును గుర్తించుట ప్రాముఖ్యమైన విషయము. అయితే కొలస్సీలోని అబద్ధ బోధకుల ఆలోచన ప్రకారం, దేవదూతలు కేవలం పరిచారకులు మాత్రమే కాదు. వారు సార్వత్రిక శక్తులు, మరియు వారి క్షుద్ర పూజలను  చేసిన వారికి, మ్రొక్కినవారికి మర్మాత్మక బోధనలను బయలుపరచిన దేవోక్తులైయున్నారు. పౌలు 2:18లో కొలస్సీలోని ఈ ఆచారాలను సూటిగా ఖండిస్తూ ఇలా వ్రాశాడు;

> అతి వినయాసక్తుడై దేవదూతారాధనయందు ఇచ్ఛకలిగిన, తాను చూచినవాటిని గూర్చి గొప్పగా చెప్పుకొనుచు … తన శరీరసంబంధమైన మనస్సువలన ఊరక ఉప్పొంగు … వాడెవడును మీ బహుమానమును అపహరింపనియ్యకుడి (కొలస్సయులకు 2:18).

దేవదూతల యొద్ద నుండి దర్శనములను పొందుకున్నామని అబద్ధ బోధకులు చెప్పుచున్నారు, మరియు దీనిని ఆధారము చేసుకొని, ఈ విధమైన దర్శనాలు పొందుకొనాలంటే సరైన ఆచారములను పూర్తిగా పాటించాలని ఇతరులను ప్రోత్సహించారు. మనకు స్పష్టముగా తెలియదుగాని, బహుశ అబద్ధ బోధకులు నిజముగానే దర్శనములను పొందుకున్నారు, కాని ఇవి దేవుని యొక్క పరిశుద్ధమైన దూతల నుండి వచ్చినవి కాదుగాని దురాత్మల ద్వార కలిగినవి అయ్యుండవచ్చు. అదే సమయములో, వారు స్వయం-ప్రేరిత లేదా మత్తు-పదార్థాల వలన పరవశమై ఉండవచ్చు. లేక వారు కేవలం అబద్ధములాడువారు కావచ్చు. ఏదేమైనా, దేవదూతల శక్తిని మరియు ప్రభావమును గూర్చిన ఈ

అతిశయోక్తికరమైన దృక్పథం ప్రాచీన ప్రపంచంలో అసాధారణమైన విషయం కాదు. కొంతమంది యూదా బోధకులు దేవదూతలను గూర్చి ఇలాంటి ఆలోచనలనే కలిగియుండిరి అని కొన్ని మృత సముద్ర ప్రతుల నుండి మనము కనుగొనవచ్చు. మరియు కొన్ని గ్రీకు తత్వాలు వాటి యొక్క దేవోక్తులను మరియు జోతిష్య శక్తులను గూర్చి ఇటువంటి విషయాలను బోధించేవిగా ఉన్నాయి. విచారకరంగా, కొలస్సీ క్రైస్తవులకు ఈ ఆలోచనను గూర్చిన అవగాహన ఉన్నందున వారు అబద్ధ బోధనలను సహేతుకమైనవిగా భావించి, ఈ అబద్ధ సిద్ధాంతములకు కొలస్సీ సంఘములో స్థానమును కల్పించారు.

> కొలస్సీ సంఘు విశ్వాసులు దేవదూతలు మరియు ఆత్మీయ జీవులను గూర్చి వినినప్పుడు, అది వారికి చాలా సమంజసమైన విషయముగా అనిపించింది ... ఎందుకంటే అది వారి గ్రీకు నమ్మక వ్యవస్థకు, వారి పూర్వపు దేవతారాధనకు పోలిక కలిగియున్నది. అది వారి సంస్కృతిలో లోతుగా నాటబడియున్నది. కాబట్టి, మీ పెంపకమునకు, లేక మీరు ఎదుగుతున్న దినములకు పోలిక కలిగియున్న ఏదో ఒక విషయమును ఒక వ్యక్తి మీకు తెలియజేసినప్పుడు, దాని పట్ల మీకు ఆప్యాయత ఉంటుంది. అప్పుడు మీకు ఒక సంబంధ బిందువు ఉంటుంది. అయితే దానిలో ఉన్న అపాయము ఏమిటంటే, కేవలం మీతో సంబంధమును బలపరచుకొనుటకు మాత్రమే నేను మీకు తెలిసిన ఒక విషయమును ఉపయోగించిన యెడల, దానిని తప్పుగా కూడా ఉపయోగించవచ్చు, ఎందుకంటే అది సత్యము మీద స్థిరపరచబడలేదు. ఇందువలనే, క్రీస్తును అధికారములన్నిటి కంటే పైగా, ఆత్మీయ శక్తులన్నిటి కంటే పైగా హెచ్చించుట ద్వారా పౌలు స్పష్టముగా మాట్లాడాడు, మరియు క్రీస్తు ద్వారా మాత్రమే సమస్తమును సృజించబడినవి మరియు సమస్తము ఆయనకు మాత్రమే చెందియున్నవి మరియు మన ఉనికి ఆయనలో స్థిరపరచబడియున్నది అని తెలిపాడు.
>
> — పాస్టర్ జాన్సన్ ఒని

దేవదూతారాధనను గూర్చి పౌలు మాట్లాడిన ప్రత్యక్ష సూచనలను ఇప్పటివరకు మనం చూశాము, గనుక ఇప్పుడు ప్రధానులను మరియు అధికారులను గూర్చి చర్చించుటకు మనం సిద్ధముగా ఉన్నాము.

**ప్రధానులు మరియు అధికారులు.** మొదటి శతాబ్దపు పరిభాషలో, "ప్రభుత్వాలు" మరియు "అధికారాలు" అనే పదాలు దేవదూతల వంటి ఆకాశమండలమందున్న ఆత్మల సమూహములకు, లేక దయ్యములకు కూడా ఉపయోగించేవారు. మనం చూచినట్లుగా, కొలస్సీలోని అబద్ధ బోధకులు ఆత్మలను మరియు ఇతర ఆత్మీయ జీవులను ఆరాధించమని విశ్వాసులను ప్రోత్సహించారు. అయితే, పౌలు ఈ అబద్ధ బోధనకు స్పందిస్తూ పరలోకము మరియు భూలోకములో ఉన్న ప్రతి ప్రభుత్వము మరియు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిల్ ను thirdmill.org నందు సందర్శించండి.

అధికారము మీద క్రీస్తు యొక్క ఆధిపత్యమును నొక్కి చెప్పాడు. కొలస్సయులకు 1:16లో యేసు యొక్క ఆధిపత్యమును గూర్చి ఆయన ఇలా వ్రాశాడు:

> ఏలయనగా ఆకాశమందున్నవియు భూమియందున్నవియు, దృశ్యమైనవిగాని, అదృశ్యమైనవిగాని, అవి సింహాసనములైనను ప్రభుత్వములైనను ప్రధానులైనను అధికారములైనను, సర్వమును ఆయనయందు సృజింపబడెను, సర్వమును ఆయన ద్వారాను ఆయనను బట్టియు సృజింపబడెను (కొలస్సయులకు 1:16).

ఇక్కడ పౌలు సింహాసనములను, ప్రభుత్వములను, ప్రధానులను అధికారములను గూర్చి మాట్లాడుతున్నాడు. "సింహాసనములు" మరియు "ప్రభుత్వములు" గ్రీకు పద రూపములైన *త్రోనోస్* (θρόνος) మరియు *కురియోటేస్* (κυριότης) అను పదములను అనువదిస్తాయి. ఈ రెండు పదాలు సాధారణంగా మానవ రాజులను మరియు ఇతర భూసంబంధమైన పాలకులను సూచిస్తాయి, కాని అవి ఆత్మీయ జీవులను కూడా సూచిస్తాయి. "ప్రధానులు" మరియు "అధికారులు," గ్రీకు పదాలైన *ఆర్కే* (ἀρχή) మరియు *ఎక్సుసియ* (ἐξουσία)ను అనువదిస్తాయి, ఇవి సాధారణంగా దేవాదూతలు మరియు దురాత్మల వంటి అదృశ్య శక్తులను సూచిస్తాయి.

కొలస్సీ పట్టణములోని అబద్ధ బోధకుల దృష్టిలో, దేవదూతలు మరియు దురాత్మల అధికారములు భూసంబంధమైన మానవ ప్రత్యర్థుల కంటే గొప్పవి. అబద్ధ బోధకులు దేవదూతల మరియు దురాత్మల ప్రభుత్వాన్ని గూర్చి అతిశయోక్తిగా చెప్పారు, కాబట్టి ఈ అదృశ్య ప్రధానుల యొక్క కార్యములు మరియు సామర్థ్యాలు వాస్తవానికి కేవలం క్రీస్తుకు చెందినవిగా ఉన్నాయి. పౌలు క్రీస్తును సృష్టికి ప్రభువుగా సన్నుతిస్తూ వారి యొక్క తప్పును ఎత్తి చూపించాడు. పౌలు ఆత్మ సంబంధమైన మరియు భూసంబంధమైన అధికారాలకు మధ్య వ్యత్యాసమును గుర్తించుటకు బదులుగా, ఆత్మ సంబంధమైన మరియు భూసంబంధమైన వాటిని భిన్నమైనవిగా కాకుండా సమానమైనవిగా సూచించాడు. అవి రెండు సృష్టించబడినవి, మరియు క్రీస్తు కంటే తక్కువ స్థాయిలో ఉన్నవి. అబద్ధ బోధకులు ఉద్ఘాటించినట్లుగా భూసంబంధమైన దానికంటే ఆత్మ సంబంధమైనది గొప్పది అని వ్యత్యాసం చూపించడం కాదుగాని, అన్నిటిమీద క్రీస్తు ఆధిపత్యమును నొక్కి చెప్పడం నిజమైన వ్యత్యాసం చూపించడం అవుతుంది. మరలా, అతడు కొలస్సయులకు 1:16లో చెప్పినట్లుగా:

> ఏలయనగా ఆకాశమందున్నవియు భూమియందున్నవియు ... సర్వమును ఆయనద్వారాను ఆయననుబట్టియు సృజింపబడెను (కొలస్సయులకు 1:16).

క్రీస్తును ఆరాధించుట ఆత్మ సంబంధమైన అధికారాలను ఆరాధించుటతో సమానము అని అబద్ధ బోధకులు భావించారు. అబద్ధ బోధకులు తాము ఆరాధించే ఆత్మ సంబంధమైన జీవులను ఎలా భావించినా, కేవలం దురాత్మలు లేక దయ్యములు మాత్రమే తమను ఆరాధించడానికి అనుమతిస్తాయనేది వాస్తవం అని పౌలు సూచించాడు. అటువంటి విగ్రహారాధనలో దేవుని యొక్క

పరిశుద్ధ దేవదూతలకు భాగము లేదు. మరియు ఆయన యొక్క శత్రువులను ఆరాధించుటకు క్రీస్తు అంగీకరించడు. కొలస్సయులకు 2:15లో ఈ విషయమును గూర్చి పౌలు చరిస్తూ, ఇలా వ్రాశాడు:

> ఆయన ప్రధానులను అధికారులను నిరాయుధులనుగా చేసి, సిలువచేత జయోత్సవముతో వారిని పట్టి తెచ్చి బాహాటముగా వేడుకకు కనుపరచెను (కొలస్సయులకు 2:15).

యేసుక్రీస్తు సిలువ ద్వారా, దేవుడు ఆత్మ సంబంధమైన ప్రధానులను మరియు అధికారులను నిరాయుధులనుగా చేసి బాహాటముగా వేడుకకు కనుపరచాడు.

> లోకములో పోరాటము ఉన్నదని మనందరికీ తెలుసు, మంచికి మరియు చెడుకు మధ్య పోరాటము జరుగుతుంది అని మనకు తెలుసు... మన జీవితము వాస్తవానికి దేవునికి మరియు ఆయనకు వ్యతిరేకముగా నిలబడినవారికి మధ్య జరుగు సార్వత్రిక యుద్ధము యొక్క నేపథ్యములో జరుగుతుంది: ప్రధానులు మరియు అధికారులు, అధికారములు, దుష్ట శక్తులు, ఈ లోకములో పనిచేయు అంధకార శక్తులు... ఈ భావన కేవలం పాత నిబంధనలో మాత్రమే కనిపించదు; యేసు భూమి మీదికి తిరిగి వచ్చినప్పుడు ఈ ఆలోచన క్రొత్త నిబంధనలో కూడా సంపూర్ణతలోనికి వస్తుంది. మరియు యేసు, ఆశ్చర్యకరమైన రీతిలో, అంతిమ యోధుడైయున్నాడు, ఎందుకంటే ఆయన యూదా భూమిని ఆక్రమించుకొనిన రోమీయులతో యుద్ధము చేయడు, కాని వాస్తవానికి, యేసు మన నిజమైన విరోధులను ఓడించుచున్నాడు — సాతాను మరియు పాపము మరియు పాపము యొక్క శక్తి మరియు దాని అంతిమ పరిణామమైన, మరణము. కాబట్టి, 1 కొరింథీ. 15లో వ్యక్తపరచబడినట్లు మరియు కొలస్సీ పత్రికలో పౌలు వర్ణించినట్లు యేసు పాపము మరియు మరణము యొక్క శక్తినంతటిని జయించినప్పుడు, స్వయంగా సాతానును ఓడించినప్పుడు సార్వత్రిక యుద్ధము ముఖ్యముగా దృష్టించబడుతుంది అని క్రొత్త నిబంధన మాట్లాడుతున్నట్లు మీరు చూడవచ్చు.
>
> — రెవ. బిల్ బర్న్స్

ఆత్మీయ ప్రధానులు మరియు అధికారములు ఆత్మీయ యుద్ధములో దేవుని వ్యతిరేకించారు. వారు తిరుగుబాటుదారులు, దురాత్మలు, దేవుని విరోధులు. వారు దయ్యములు, పరిశుద్ధ దూతలు కాదు. కాని యేసుక్రీస్తు ద్వారా, దేవుడు యుద్ధము చేసే దురాత్మల యొక్క సామర్థ్యమును కొల్లగొట్టి, ఓడించి అవమానించాడు. ఈ పతనమైన, శక్తిలేని, ఓటమికి గురైన దురాత్మలే కొలస్సీలో అబద్ధ బోధకులు ఆరాధించుచున్న ఆత్మ సంబంధమైన ప్రధానులు, వీరిని పౌలు "ప్రధానులు మరియు అధికారములు" అని సూచించాడు.

దేవదూతలు మరియు ఆత్మ సంబంధమైన ప్రధానులు, అధికారములను గూర్చిన పౌలు చర్చను ఇప్పటివరకు మనం పరిశీలించాము, గనుక ఈ లోకసంబంధమైన మూలపాఠములను గూర్చి పౌలు మాట్లాడిన విధానమును చూచుటకు ఇప్పుడు సిద్ధంగా ఉన్నాము. మునుపు మనం చెప్పినట్లుగా, ఇది, ఆత్మ సంబంధమైన జీవులను సూచించుటకు ఉపయోగించబడిన మరొక పదసమూహము అయ్యున్నది.

**మూలపాఠములు.** మొదటి శతాబ్దములో, "మూలపాఠములు" అని అనువదించదగిన *స్టోయికియ* (σ τ ο ι χ ε ῖ α) అను గ్రీకు పదము సాధారణంగా నక్షత్రాలు మరియు గ్రహాలకు సంబంధించిన దేవతలు మరియు ఆత్మ సంబంధమైన శక్తులను సూచిస్తుంది. *స్టోయికియ* అను పదము భౌతికపరమైన మూలకాలను సూచించుటకు కూడా ఉపయోగించబడింది: భూమి, గాలి, అగ్ని మరియు నీరు. ఈ మూలపాఠములు లేదా మూలకాలు స్త్రీలు మరియు పురుషుల యొక్క విధిని ప్రభావితం చేస్తాయని మరియు నియంత్రిస్తాయని భావించారు. పౌలు స్పష్టముగా *స్టోయికియ* అను పదమును గలతీయులకు 4:8-9లో ఈ విధముగానే ఉపయోగించాడు:

> ఆ కాలమందైతే మీరు దేవుని ఎరుగనివారై, నిజమునకు దేవుళ్లు కానివారికి దాసులై యుంటిరి గాని ..., బలహీనమైనవియు నిష్ప్రయోజనమైనవియునైన మూల పాఠముల తట్టు మరల తిరుగనేల? మునుపటివలె మరల వాటికి దాసులైయుండ గోరనేల? (గలతీయులకు 4:8-9).

ఇక్కడ, "మూల పాఠములు" అను పదము గ్రీకు పదమైన *స్టోయికియ* ను అనువదిస్తుంది, మరియు "స్వాభావికంగా దేవతలు కానివారిని" ఇది సూచిస్తుంది. అనగా, అన్య దేవతలుగా పరిగణించబడుతున్న దయ్యాలను సూచిస్తుంది. *స్టోయికియ* అను పదము యొక్క ఇదే అర్థం కొలస్సయులకు 2:8లో కూడా ఉద్దేశించబడింది. అక్కడ ఆయన ఈ మూల పాఠములను ఖండించాడు:

> ఆయనను అనుసరింపక మనుష్యుల పారంపర్యాచారమును, అనగా ఈ లోకసంబంధమైన మూలపాఠములను అనుసరించి మోసకరమైన నిరర్థక తత్వ జ్ఞానముచేత మిమ్మును చెరపట్టుకొని పోవువాడెవడైన ఉండునేమో అని జాగ్రత్తగా ఉండుడి (కొలస్సయులకు 2:8).

ఈ "మూలపాఠములు" లేదా *స్టోయికియ* అబద్ధ బోధకుల యొక్క తత్వ జ్ఞానమునకు ఆధారము అయ్యున్నది అని పౌలు సూచించాడు. మరోమాటల్లో, అబద్ధ బోధకుల యొక్క మత పారంపర్యాచారాలను తిరస్కరించాలి, ఎందుకంటే అవి అబద్ధ దేవతలను నివేదిస్తాయి. మూలపాఠములు మరియు ఆత్మీయ శక్తులను గూర్చిన ఇవే ఆలోచనలను నిబంధనల మధ్య కాలములో మరియు మొదటి శతాబ్దములో, ముఖ్యముగా పాలస్తీనా బయట కొన్ని యూదామత శాఖలు కలిగియుండినవి. ఈ అబద్ధ యూదా నమ్మకములు పౌలు దినములలో కొలస్సీలో ప్రత్యక్షమైన అబద్ధ బోధకు రంగమును సిద్ధము చేశాయి. క్లుప్తంగా, కొలస్సీలోని అబద్ధ బోధకులు యూదుల న్యాయవ్యవస్థ, అన్య మతము,

మరియు క్రైస్తవ్యమును మిళితము చేసినట్లు, మరియు సాధారణంగా మూల పాఠములు లేదా *స్టోయికేయ* గా పిలువబడే ఈ జ్యోతిష్య లేదా విశ్వ ప్రధానుల ఆరాధనను ప్రోత్సహించినట్లు తెలుస్తుంది.

కొలస్సయులకు పౌలు వ్రాసిన పత్రిక యొక్క నేపథ్యమును ఇప్పటివరకు **మనం పరిశీలించాము గనుక**, మనము మన యొక్క రెండవ అంశమును చూద్దాము: పౌలు కొలస్సయులకు వ్రాసిన పత్రిక యొక్క ఆకృతి మరియు విషయ సూచిక.

## ఆకృతి & విషయ సూచిక

ఇంతకు ముందు మనము చూసినట్లు, మొదటి శతాబ్దములో కొలస్సీలో ఉన్న సంఘము కొన్ని తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొన్నది. ఇతర సంఘాల వలె, వారు ఎన్నడూ అపొస్తులత్వ శిక్షణను పొందలేదు. సంఘము దైవజనుల ద్వారా స్థాపించబడినను, అది అపొస్తలుల యొక్క వేదాంతము మీద నాటబడలేదు. ఇది కొలస్సీ క్రైస్తవులను ముఖ్యంగా అబద్ధ బోధనకు గురిచేసింది. కాబట్టి, అబద్ధ బోధకులు యూదా మతము మరియు అన్యమత విగ్రహారాధన యొక్క దుర్మార్గతతో వారి మీద దాడి చేయుట ప్రారంభించినప్పుడు, సత్యము మరియు అబద్ధము మధ్య వ్యత్యాసము కనుగొనుట వారికి కష్టమయ్యింది. జ్ఞానయుక్తముగా, సంఘములో కొందరు వారి సమస్యను గుర్తించి, పౌలు సహాయమును కోరారు. మరియు కొలస్సయులకు పత్రిక వ్రాస్తూ పౌలు స్పందించాడు.

పౌలు కొలస్సయులకు వ్రాసిన పత్రిక నాలుగు ప్రధాన భాగాలుగా విభజించబడుతుంది.

- 1:1-2లోని అభివందనము;
- 1:3-14లో కృతజ్ఞత ప్రోత్సాహములు మరియు విజ్ఞాపన;
- 1:15-4:6లో క్రైస్తవ్యము యొక్క శ్రేష్ఠత్వము మీద దృష్టిపెట్టు ముఖ్య భాగము; మరియు
- 4:7-18లో చివరి శుభవచనాలు

1:1-2లో ఉన్న క్లుప్త అభివందనమును మొదట చూద్దాము.

### అభివందనం (1:1-2)

అభివందనం అపొస్తులుడైన పౌలును ఈ పత్రిక యొక్క అధికారికమైన రచయితగా గుర్తిస్తుంది మరియు ఈ పత్రిక పౌలు యొక్క శిష్యుడైన తిమోతి ద్వారా కూడా వ్రాయబడింది అని చెబుతుంది. అయితే పౌలు మాత్రమే పత్రిక మీద సంతకం చేశాడు గనుక అతడే ప్రాథమిక రచయిత అని స్పష్టమౌతుంది. అభివందనంలో ఆశీర్వాదముగా పనిచేసే ఒక చిన్న దీవెన వాక్యం కూడా ఉంది.

## ప్రోత్సాహములు (1:3-14)

కృతజ్ఞత మరియు విజ్ఞాపనను గూర్చిన ప్రోత్సాహము 1:3-14లో కనిపిస్తుంది, అటు తరువాత కొలస్సయులను గూర్చి ఎపఫ్ర ద్వారా పౌలు అందుకున్న నివేదన గూర్చి చర్చిస్తుంది. కొలస్సయలోని సంఘమును ఎపఫ్రా స్థాపించాడు. పౌలు యొక్క నిర్బంధ సమయంలో ఇతడు పౌలుతో కూడా సమయం గడిపినట్లు మీరు జ్ఞాపకం చేసుకుంటారు. పౌలును దర్శించేటప్పుడు, విశ్వాసము మరియు ప్రేమ గలిగిన అపొస్తలునికి కొలస్సీ విశ్వాసులను గూర్చి ఎపఫ్ర తెలియజేశాడు మరియు ఇద్దరూ కూడా కొలస్సీ సంఘమును గూర్చి ప్రార్థనలో కొంత సమయం గడిపారు. కాబట్టి, పౌలు వారికి పత్రికను వ్రాసినప్పుడు, వారు కలిగియున్న విశ్వాసమును గూర్చి, రక్షణను గూర్చి యెల్లప్పుడు దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నానని చెప్పాడు. మరియు దేవుడు వారిని దీవించునట్లు మరి ముఖ్యముగా ఆత్మ సంబంధమైన వివేకము కలిగించి, ప్రతి సత్కార్యములో సఫలము చేయుటకు వారిని బలపరచునట్లు నిరంతరం ప్రార్థించుచున్నానని వారికి తెలియజేశాడు.

## చివరి శుభవచనాలు (4:7-18)

ఇప్పుడు, పత్రిక యొక్క ముఖ్య భాగమును చూచుటకు ముందు, కొలస్సీ పత్రిక యొక్క చివరి భాగమును మనము పరిగణిద్దాము. 4:7-18లోని కొలస్సయులకు వ్రాసిన పత్రిక యొక్క చివరి భాగములో, చెరసాలలో అతనితో పాటు ఉన్న అనేకుల నుండి కూడా పౌలు కొలస్సయులకు శుభవచనాలు పంపాడు. తుకికు మరియు ఒనేసిము సంరక్షణలో పౌలు ఈ పత్రికను పంపాడని ముగింపు మాటలు సూచిస్తాయి. తుకికు ఎఫెసీయులకు పత్రికను అందించాడు, మరియు ఒనేసిము ఫిలేమోను పత్రికను అందించాడు. మూడు పత్రికలు – కొలస్సయులకు, ఎఫెసీయులకు మరియు ఫిలేమోనుకు – ఇంచుమించు ఒకే సమయంలో వ్రాయబడి పంపబడ్డాయని ఇది సూచిస్తుంది. ముగింపులో లవొదికయలోని సంఘముకు రాసిన లేఖ గూర్చి కూడా ప్రస్తావించబడింది మరియు ఆ పత్రికను కొలస్సయులు చదువమని, తమ లేఖను లవొదికయ సంఘము వారితో కూడా పంచుకొనుమని అతడు హెచ్చరించాడు. ప్రత్యేక పరిస్థితులలో ప్రత్యేక వ్యక్తులకు పౌలు ఈ పత్రికలను వ్రాసినప్పటికీ, అవి వేర్వేరు శ్రోతలకు కూడా వర్తింపజేయాలని అతడు ఉద్దేశించినట్లు ఇది మనకు తెలియజేస్తుంది.

> తన పత్రిక పలువురు శ్రోతలకు అనువర్తించబడాలని పౌలు ఉద్దేశించాడు అని మనము చెప్పవచ్చు. మొదటిగా, విషయముల యొక్క సార్వత్రికతను చూడండి. అనగా, కొలస్సీలో కొన్ని ప్రత్యేకమైన సమస్యలు, అనగా సృష్టిలో ప్రథమ ఫలముగా క్రీస్తు యొక్క శ్రేష్ఠత, మృతులలో నుండి లేచిన మొదటివాడు, మన విశ్వాసమును మన సొంత సంస్కృతితో మిళితము చేయు ధోరణి లేక శోధన, జాతీయ నేపథ్యము, భర్తలు మరియు భార్యలు మరియు కుటుంబాలు ఒకరితో ఒకరు ఎలా నడుచుకోవాలి అను గృహ సంబంధ విషయములు ఉన్నప్పటికీ,

> ఇవన్నీ సార్వత్రిక అనువర్తన కలిగిన విషయములు అని, పౌలు ఈ సార్వత్రిక విషయములను గూర్చి మాట్లాడదలచాడు అని మనము చెప్పవచ్చు. అయితే పత్రిక యొక్క ముగింపులో అతడు "మీరు ఈ పత్రికను చదివిన తరువాత, ఇతర సంఘములతో కూడా పంచుకోండి" అని చెప్పుట ద్వారా ఇది మరింత స్పష్టమవుతుంది. మరొక మాటలో, మీరు చదివిన తరువాత దీనిని ఇతరులకు ఇవ్వండి. కాబట్టి, పౌలు తన ఉద్దేశ్యములను కొలస్సీ పత్రిక యొక్క ముగింపులో స్పష్టము చేయుచున్నాడు, కాబట్టి ఈ పత్రిక మరియు లేఖనములలో మనకు అందుబాటులో ఉన్న ఇతర పత్రికలు పలు సంఘముల మధ్య తిరిగాయి కాబట్టి మనము వాటిని వారి మధ్య తిరిగిన పత్రికలు అని పిలువవచ్చు.
>
> — రెవ. మైఖేల్ గ్లోడో

పౌలు కొలస్సయులకు వ్రాసిన పత్రిక యొక్క ముఖ్య భాగము 1:15లో ఆరంభమై 4:6 వరకు వ్యాపించింది. ఇది కొలస్సీ సంఘమును ఇబ్బందిపెట్టిన ముఖ్యమైన సమస్యను గూర్చి సూటిగా మాట్లాడుతుంది — వారి సంఘములోనికి ప్రవేశించిన అబద్ధ బోధల మధ్య క్రైస్తవ్యము యొక్క శ్రేష్ఠత్వమును పట్టుకొనియుండు విషయములో వారు విఫలమగుట.

## క్రైస్తవ్యము యొక్క శ్రేష్ఠత్వము (1:15–4:6)

క్రైస్తవ్యము యొక్క శ్రేష్ఠత్వమును గూర్చి పౌలు చేయు చర్చను నాలుగు ముఖ్య భాగములుగా విభాగించవచ్చు: మొదటిగా, 1:15-20లో స్వయంగా క్రీస్తు యొక్క శ్రేష్ఠత్వము; రెండవదిగా, 1:21-2:5లో క్రీస్తు పరిచారకుల యొక్క శ్రేష్ఠత్వము; మూడవదిగా, 2:6-23లో క్రీస్తునందు రక్షణ యొక్క శ్రేష్ఠత్వము; మరియు నాల్గవదిగా, 3:1-4:6లో అబద్ధ బోధకుల యొక్క మార్గముల కంటే ఉన్నతముగా క్రైస్తవ జీవనము యొక్క శ్రేష్ఠత్వము. స్వయంగా క్రీస్తు యొక్క శ్రేష్ఠత్వముతో ఆరంభించి, వీటిలో ప్రతి భాగమును మనము క్లుప్తంగా చూద్దాము.

### క్రీస్తు యొక్క శ్రేష్ఠత్వము (1:15-20)

అబద్ధ బోధకులు ఆకాశమండలమందున్న శక్తులను, ఆత్మీయ శక్తులను ఆరాధించుమని కొలస్సీ సంఘముకు బోధించుటకు ప్రయత్నిస్తున్నారు. కఠినమైన జీవనము ఆత్మీయ శక్తులను శాంతిపజేస్తుందని మరియు ఈ అబద్ధ దేవతల నుండి కొంత ప్రయోజనం పొందుతామని వారు భావించారు గనుక సన్యాస జీవన విధానాన్ని ప్రోత్సహించారు. కాబట్టి, ఈ భయంకరమైన అబద్ధ దేవతలను యేసు క్రీస్తుతో వ్యత్యాసపరచుట ద్వార పౌలు ఈ అబద్ధ బోధలను ఖండించుట ఆరంభించాడు. క్రీస్తు సృష్టియంతటికి రాజు మరియు సకల సంపూర్ణత, అధికారము గలవాడని పౌలు ఉద్ఘాటించాడు. దీనిని



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిల్ ను thirdmill.org నందు సందర్శించండి.

మించి, లోకము యొక్క మూలపాఠములు రక్షణాశీర్వాదములను అందించుటలో సామర్థ్యము లేనివిగాను మరియు ఘనతకు అనర్హమైనవిగాను ఉన్నాయని పౌలు బోధించాడు.

కొలస్సీ. 1:15-20లో, క్రీస్తు శ్రేష్ఠత్వములోని కనీసం ఆరు ముఖ్యమైన కోణములను గూర్చి పౌలు మాట్లాడాడు. ఈ వివరములు చాలామట్టుకు కొలస్సీలోని అబద్ధ బోధలకు పూర్తిగా వ్యతిరేకముగా ఉన్నవి. ఈ వివరముల మధ్య, 15వ వచనములో పౌలు క్రీస్తు దేవుని స్వరూపము అని తెలిపాడు, 15వ వచనములోనే సర్వసృష్టికి ఆదిసంభుతూడు అని, 16వ వచనములో సృష్టికి కారకుడు అని, 18వ వచనములో అద్వితీయ ప్రభువు అని, 19వ వచనములో శరీరధారియైన దేవుడు అని, మరియు 20వ వచనములో దేవునికి మరియు మానవాళికి మధ్య ఉన్న ఏకైక సమాధానకర్త అని తెలిపాడు. క్రీస్తును గూర్చిన ఈ వర్ణనలను ఒకొక్కటిగా క్లుప్తంగా చూద్దాము.

*దేవుని స్వరూపము (1:15).* మొదటిగా, క్రీస్తు అదృశ్యదేవుని స్వరూపి అని చెప్పుచు పౌలు ఆరంభించాడు. ఈ వర్ణన అబద్ధ బోధకులు ఘనపరచిన ఆత్మీయ శక్తులకు క్రీస్తును పూర్తిగా భిన్నమైనవానిగా చూపుతుంది. కొలస్సయులకు 1:15-16లో యేసు గూర్చి పౌలు ఎలా వర్ణించాడో వినండి:

> ఆయన అదృశ్యదేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆదిసంభూతుడై యున్నాడు ... సర్వమును ఆయనద్వారాను ఆయననుబట్టియు సృజింపబడెను (కొలస్సయులకు 1:15, 16).

మానవులందరు దేవుని స్వరూపులు అని లేఖనాలు చాలాసార్లు మాట్లాడుతున్నప్పటికీ, ఇక్కడ పౌలు మనస్సులో సృష్టియంతటి మీద యేసు యొక్క శక్తి మరియు అధికారముకు సంబంధించిన ఒక ప్రత్యేకమైన విషయం ఉంది. “దేవుని స్వరూపము” అను వ్యక్తీకరణమును పౌలు ఉపయోగించినప్పుడు, కొలస్సీలోని అబద్ధ బోధకులు ఉపయోగించిన విధానము అతని మనసులో ఉంది, దీనిని వారు గ్రీకు తత్వజ్ఞానం నుండి పొందుకున్నారు.

పౌలు దినములలోని కొన్ని గ్రీకు తత్వ జ్ఞానములలో, స్వయంగా విశ్వమే దేవుని స్వరూపము అని పరిగణించేవారు. విశ్వము దేవుని యొక్క అత్యున్నతమైన ప్రకటన అని, మరియు దాని ప్రకటన ద్వారా ప్రజలు జ్ఞానమును మరియు వివేకమును పొందుకోగలరని ఈ ఆలోచన తెలియజేస్తుంది. ఈ ఆలోచనను క్రీ. పూ. నాల్గవ శతాబ్దములో వ్రాయబడిన ప్లేటో యొక్క *తిమయుస్* అను రచన కాలము నుండే మనము పొందుకుంటాము. మరియు క్రీ.శ. రెండు మరియు మూడవ శతాబ్దములకు చెందిన మూడింతలు గొప్పవాడైన హెర్మేస్ దేవతను గూర్చిన జ్ఞోస్తిక రచనలలో కూడా చూస్తాము. కాబట్టి, అబద్ధ బోధకులు గ్రహాలు మరియు మూలపాఠములను దేవుని స్వరూపముగా చూస్తుండగా, పౌలు క్రీస్తును దేవుని స్వరూపముగా చూపించాడు. అతడు గ్రీకు తత్వ జ్ఞాన పదమైన “దేవుని స్వరూపము”ను క్రీస్తు దేవుని ఉన్నతమైన ప్రత్యక్షత అని — మరియు అబద్ధ బోధకులు ఆరాధించు దయ్యములు కారని —

చూపుటకు ఉపయోగించాడు. దేవుని ఉన్నతమైన జ్ఞానము మరియు బుద్ధి కొరకు విశ్వాసులు క్రీస్తు వైపుకు చూడాలి.

*సర్వసృష్టికి ఆదిసంభూతుడు (1:15).* రెండవదిగా, పౌలు క్రీస్తును సర్వసృష్టికి ఆదిసంభూతుడు అని వర్ణించాడు. మునుపటి వలెనే, పౌలు అబద్ధ బోధకులను తిరస్కరించుటకు చాలా జాగ్రత్తగా పదాలను ఎన్నుకున్నాడు. క్రీస్తును గూర్చి కొలస్సయులకు 1:15-16లో అతడు ఏమి వ్రాశాడో మరోసారి వినండి:

> ఆయన అదృశ్యదేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆదిసంభూతుడై యున్నాడు ... సర్వమును ఆయనద్వారాను ఆయననుబట్టియు సృజింపబడెను (కొలస్సయులకు 1:15, 16).

*ప్రోటోటోకోస్* (πρωτότοκος) అను గ్రీకు పదము, ఇక్కడ “ఆదిసంభూతుడు” అని అనువదించబడింది, ఇది తరచుగా జనన క్రమము కాకుండా ఆధిపత్యమును మరియు అధికారమును సూచిస్తుంది. ప్రాచీన ప్రపంచంలో, కుటుంబంలో జ్యేష్టకుమారుడు అనగా మొదటిగా జన్మించిన వ్యక్తి అని మాత్రమే కాదు. బదులుగా, జ్యేష్టుడు అనగా గొప్ప వారసత్వ హక్కులను కలిగినవాడు. తన తండ్రి మరణము తరువాత కుటుంబమును నడిపించువాడు. ఉదాహరణకు, అక్కలు ఉన్నప్పటికీ కూడా పెద్ద మగపిల్లవాడు “జ్యేష్టుడు”గా పరిగణించబడ్డాడు. అంతేకాకుండ, పెద్ద కుమారుడు కొన్ని కారణాల వలన తన స్థానము నుండి తొలగించబడినట్లైతే, చిన్నవాడు జ్యేష్టుడుగా పరిగణించబడతాడు.

ఇప్పుడు, ప్రపంచం సృష్టించబడకముందే క్రీస్తు వాస్తవానికి “జన్మించాడని” సూచించడానికి “ఆదిసంభూతుడు” అను పదమును కొన్ని ప్రముఖ మతారాధనలు అపార్థం చేస్తుకున్నారని మనం సూచించాలి. అనగా, క్రీస్తు ఒక సృష్టము అయ్యున్నాడు అని, మరియు తండ్రియైన దేవునితో సారములో ఒకడు కాడు అని, అధికారము మరియు శక్తి విషయములో తండ్రితో సమానుడు కాడు అని వారు నమ్మారు. అయితే పౌలు, “ఆదిసంభూతుడు” అను క్రీస్తు యొక్క స్థాయిని సృష్టియంతటి మీద ఆయన అధికారం మరియు శ్రేష్ఠత్వముతో పోల్చాడు, మరియు యేసు ఉనికిలో లేని సమయమును గూర్చి ప్రస్తావించలేదు.

క్రీస్తు సర్వసృష్టికి ఆదిసంభూతుడు అని పౌలు చెప్పినప్పుడు, క్రీస్తు తండ్రియొక్క జన్మహక్కును కలిగియున్నాడు అని అర్థమిస్తుంది కాని, ఇతరులందరికంటే ముందు సృష్టించబడ్డాడు అని కాదు. క్రీస్తు సృష్టిలో భాగమని పౌలు చెప్పలేదుగాని, సృష్టికి ప్రభువు అని చెప్పాడు. కొలస్సీ పట్టణములో ఉన్న అబద్ధ బోధకుల యొక్క అబద్ధ దేవతలకు ఏ ఒక్కరికీ ఆశీర్వాదములను అనుగ్రహించు శక్తి లేక అధికారము లేదు అని స్పష్టము చేయుటకు అతడు దీనిని ఉద్ఘాటించాడు. క్రీస్తు, మరియు క్రీస్తు మాత్రమే ఆదిసంభూతుడు, దేవుని ఆశీర్వాదములన్నిటిని వారసత్వంగా పొందినవాడు మరియు ఆయన మాత్రమే వాటిని ఇతరులకు ఇవ్వగలడు.

*సృష్టికి కారకుడు (1:16).* మూడవదిగా, క్రీస్తు సృష్టికి కారకుడు, మరియు దేవుడు ఆయన ద్వారానే విశ్వమును సృష్టించాడు అని పౌలు చెప్పాడు. యూదుల మార్మిక సిద్ధాంతము ప్రాముఖ్యమైన

పాత్రలను – బైబిలు దేవదూతలను గాక దేవునిని మరియు క్రీస్తును సూచించే పాత్రలును – చాలాసార్లు సృష్టిలోని దేవదూతలకు ఆపాదించింది. మరియు గ్రీకు తత్వశాస్త్రములో, మూల పాఠములు మరియు ఇతర జ్యోతిష్య శక్తులకు సాధారణంగా ఇలాటి పాత్రలు కేటాయించబడినవి. అయితే క్రీస్తు మాత్రమే సృష్టికి కారకుడు అని పౌలు ఉద్ఘాటించాడు. ఆయన సృష్టికర్త, మరియు ఈ మిగిలిన అధికారములన్నీ ఆయన కంటే తక్కువగాను, మరియు ఆయనకు లోబడునవిగాను ఉన్నవి. కొలస్సయులకు 1:16లో అతడు ఏమి వ్రాశాడో వినండి:

> ఏలయనగా ఆకాశమందున్నవియు భూమియందున్నవియు, దృశ్యమైనవిగాని, అదృశ్యమైనవిగాని, అవి సింహాసనములైనను ప్రభుత్వములైనను ప్రధానులైనను అధికారములైనను, సర్వమును ఆయనయందు సృజింపబడెను, సర్వమును ఆయన ద్వారాను ఆయనను బట్టియు సృజింపబడెను (కొలస్సయులకు 1:16).

మునుపు మనం చూచినట్లుగా, "ప్రధానులు" మరియు "అధికారాలు" అను పదాలు అబద్ధ బోధకులు ఆరాధించే దయ్యముల వంటి ఆత్మీయ శక్తులను సూచించుచున్నవి. మరియు పౌలు మాటల ప్రకారం, ఈ ప్రధానులు మరియు అధికారాలన్నియు క్రీస్తుకు లోబడినవిగా ఉన్నాయి. సృష్టికి కారకుడుగా క్రీస్తు యొక్క ప్రాధాన్యత, అతిగొప్ప ఆత్మీయ శక్తులతో సహా, సృష్టిలోని ప్రతిదాని మీద ఆయనను శ్రేష్ఠమైనవానిగా చేసింది.

**అద్వితీయ ప్రభువు (1:18).** నాల్గవదిగా, దేవుడు క్రీస్తును సంఘముకు శిరస్సుగా ఉంచాడు గనుక ఆయన శిరస్సుగా ఉన్నాడు అని పౌలు ఉద్ఘాటించాడు. కొలస్సయులకు 1:18లో పౌలు మాట్లాడిన మాటలు వినండి:

> సంఘము అను శరీరమునకు ఆయనే శిరస్సు; ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యము కలుగు నిమిత్తము, ఆయన ఆదియైయుండి మృతులలోనుండి లేచుటలో ఆదిసంభూతుడాయెను (కొలస్సయులకు 1:18).

సృష్టికర్తగా ఉండుటతో పాటుగా, క్రీస్తు సంఘమునకు శిరస్సుగా ఉన్నాడు అని మరియు "మృతులలో నుండి లేచుటకు ఆదిసంభూతుడై"యున్నాడు అని పౌలు వివరించాడు. మరొక మాటలో, ఆయన క్రొత్త మానవాళి అయిన సంఘమునకు మరియు క్రీస్తుతో కూడా నూతన జీవమునులోనికి లేపబడినవారందరికి ప్రభువు అయ్యున్నాడు. "ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యము కలుగు నిమిత్తము" క్రీస్తు పాత సృష్టి మరియు క్రొత్త సృష్టికి శిరస్సు అయ్యున్నాడు. కొలస్సీ సంఘమును ప్రభావితము చేయుట ఆరంభించిన అబద్ధ బోధకులకు భిన్నముగా, క్రీస్తు యొక్క ఉన్నతమైన ప్రభుత్వము మరియు అన్ని విషయముల మీద ఆయన మహిమగల సార్వభౌమత్వమును నిరాకరించు ప్రతిది అబద్ధమైయున్నది.

*శరీరధారియైన దేవుడు (1:19).* ఐదవదిగా, క్రీస్తు శరీరధారియైన దేవుడు అని పౌలు వివరించాడు. గ్రీకు అన్యమతావాదం మరియు యూదుల మార్మికవాదం యొక్క ప్రధానులు మరియు అధికారాలు చేసిన ప్రకటనలన్నిటికంటే ఈ ప్రముఖ ప్రకటన అధిగమిస్తుంది. కొలస్సయులకు 1:19-20లోని పౌలు మాటలను వినండి:

> ఆయనయందు సర్వసంపూర్ణత నివసింపవలెననియు ... తండ్రి అభీష్టమాయెను (కొలస్సీ. 1:19-20)

పౌలు స్పష్టము చేసినట్లు, క్రీస్తు శరీరధారియైనను — అనగా నిజముగా నరుడు అయినను — దేవుని పూర్ణత ఆయనలో నివసించుచున్నది, కాబట్టి క్రీస్తు ఉన్నతమైన దేవుని యొక్క శరీరరూపి అయ్యున్నాడు. కొలస్సీ పట్టణములో ఉన్న అబద్ధ బోధకులు ఆత్మలను, లేక ప్రధానులను మరియు అధికారులను మ్రొక్కుటకు పిలుపునిచ్చారు, ఎందుకంటే ఈ ఆత్మలకు మానవ విషయముల మీద బలమైన ప్రభావము ఉన్నది అని భావించబడింది. మరియు స్పష్టముగా, కొలస్సీ సంఘములో కనీసం కొంతమందైనా ఈ బోధనకు లోబడ్డారు అని తెలుస్తుంది. అయితే దేవుని యొక్క సర్వసంపూర్ణత యేసుక్రీస్తులో నివాసము చేస్తుంది అని పౌలు బోధించాడు. క్రీస్తు విశ్వమును సృజించిన దేవుని యొక్క నరావతారము అయ్యున్నాడు, మరియు ప్రజలందరూ కూడా ఆయనను ప్రభువుగా గుర్తించాలి. ఇది అబద్ధ బోధకులు ఆరాధించే తక్కువ ఆత్మీయ జీవుల కంటే క్రీస్తును గొప్పగా చేస్తుంది.

*ఏకైక సమాధానకర్త (1:20).* చివరిగా, దేవునికి మరియు పతనమైన పాపపు లోకమునకు మధ్య ఆయన ఏకైక సమాధానకర్త అని చెబుతూ పౌలు క్రీస్తును ఘనపరచాడు. కొలస్సయులకు 1:19-20లో క్రీస్తును గూర్చిన ఈ సత్యమును పౌలు వివరించాడు.

> ఆయన సిలువరక్తముచేత సంధిచేసి, ఆయనద్వారా సమస్తమును, అవి భూలోకమందున్నవైనను పరలోకమందున్నవైనను, వాటినన్నిటిని ఆయనద్వారా తనతో సమాధానపరచుకొన వలెననియు తండ్రి అభీష్టమాయెను (కొలస్సయులకు 1:19-20).

యేసు ద్వారా "సమస్తమును తనతో సమాధానపరచుకొనవలెననునది" దేవుని ప్రణాళికయైయున్నది. అనగా, "సిలువ రక్తము ద్వారా" యేసు క్రీస్తు మాత్రమే దేవునికి మరియు పతనమైన లోకమునకు మధ్య సమాధానమును కలిగించగలడు. ఫలితంగా, క్రీస్తు మహిమలో తిరిగివచ్చునప్పుడు, ఆయన తన శాంతి "భూమి మీద లేక ఆకాశము మీద" ఉన్న సమస్తమునకు కలిగిస్తాడు.

> మనము పరిశుద్ధ దేవునితో ఎలా సమాధానపడగలము, మరియు ఆయన ఎదుట నీతిమంతులుగా ఎలా తీర్చబడగలము? క్రీస్తునందు ఆయన కేవలం పరాయి మూడవ వ్యక్తి కాదు. ఆయన అందరిలో మరొకడు కాదు. ఆయన దైవ-

> మానవుడు, దేవుని సొంత నీతి అవసరతలను తన మీద వేసుకొని, మన స్థానములో నిలువబడి, మన ప్రతినిధిగా వెళ్లి, మన కొరకు మరణించిన త్రిత్వములో రెండవ పురుషమూర్తి, తద్వారా ఆయన మన పాపమును మోయుట ద్వారా, తనలో తన సొంత నీతి అవసరతలను నెరవేర్చుట ద్వారా, ఆయన మన కొరకు నిలబడుతున్నాడు కాబట్టి ఆయనను నమ్మి మనము క్షమించబడతాము. ఆయన మన నిబంధన శిరస్సుగా నిలిచియున్నాడు. తన మరణము, తన పునరుత్థానము ద్వారా సాధ్యమైన సమస్తము తరువాత మనకు అనువర్తించబడుతుంది. తద్వారా మనము ఆయనతో కలిసి మరణిస్తాము. మనము ఆయనతో లేపబడతాము. మన ఋణము తీర్చబడుతుంది, మరియు తండ్రి ఎదుట నీతిమంతులుగా తీర్చబడి విశ్వాసముతో మనము నిలువబడగలుగుతాము.
>
> — డా. స్టీఫెన్ జె. వెల్లం

మన దృష్టికోణములో నుండి, కొలస్సీలో ఉన్న అబద్ధ బోధకులు బలహీనమైన శక్తులను ఆరాధించుటకు పిలుపును పొందారు. కొలస్సయులు ఈ బోధకు లోబడుట అంటే, క్రీస్తుకు మాత్రమే చెందిన మహిమను మరియు అధికారమును తగ్గించుట లేక దొంగిలించుట అవుతుంది. తుదకు, పౌలు అబద్ధ బోధకులను హేళన చేసి, వారు కొలస్సీ క్రైస్తవులను క్రీస్తు నుండి దూరముగా నడిపించుచున్నారు అని హెచ్చరించాడు. పౌలు ప్రకటించిన సువార్త, లేక శుభవార్త ఏమిటంటే, దేవుడు సర్వసృష్టిని పాపములేని, సహజమైన మరియు శాశ్వతముగా ఆశీర్వదించబడిన స్థితికి పునరుద్ధరించుచున్నాడు. మరియు ఆయన దీనిని యేసుక్రీస్తు ద్వారా, మరియు యేసుక్రీస్తు ద్వారామాత్రమే చేయుచున్నాడు. యేసు ద్వారా మాత్రమే పాపములు క్షమించబడతాయి మరియు దేవుని కృప అనుగ్రహించబడుతుంది. అబద్ధ బోధకులు ఆరాధించే శక్తిహీనమైన చిన్న ఆత్మలను గూర్చి చింతించవలసిన అవసరత ఏమాత్రము లేదు. దేవునిని చేరుకొనే మరియు ఆయన శాశ్వత ఆశీర్వాదములను పొందుకొనే మార్గం యేసులో ఉచితంగా లభిస్తుంది.

కనీసం ఆరు మార్గములలో, క్రీస్తు అబద్ధ బోధకులు ఆరాధించు ప్రధానులు మరియు అధికారముల మీద శ్రేష్ఠత కలిగియున్నాడు అని పౌలు బోధించాడు. క్రీస్తు, క్రీస్తు మాత్రమే, దేవుని స్వరూపమైయున్నాడు, సర్వసృష్టికి ఆదిసంభూతుడు, సృష్టికి కారకుడు, అద్వితీయ ప్రభువు, దేవుని శరీరధారి, మరియు ఏకైక సమాధానకర్త అయ్యున్నాడు. కొలస్సీలో అబద్ధ బోధకులు దేవతలు అని పిలచు అన్నిటి కంటే ఆయన శ్రేష్ఠుడు.

ఆత్మీయ శక్తుల మీద క్రీస్తు యొక్క శ్రేష్ఠతను కనుపరచు క్రైస్తవ్యము యొక్క శ్రేష్ఠత మీద దృష్టిపెట్టిన పిమ్మట, పౌలు రెండవ అంశమును గూర్చి మాట్లాడాడు: కొలస్సీ. 1:21-2:5లో క్రీస్తు పరిచారకుల యొక్క శ్రేష్ఠత్వము.

## క్రీస్తు పరిచారకుల యొక్క శ్రేష్ఠత్వము (1:21-2:5)

ప్రభావవంతముగా, క్రీస్తు అబద్ధ దేవతల కంటే సర్వశ్రేష్ఠత్వం గలవాడు గనుక, క్రీస్తు పరిచారకులు కూడా అబద్ధ దేవతలను సేవించే వారికంటే శ్రేష్ఠులు అని పౌలు వాదించాడు. పౌలు యొక్క వాదన ఐదు ముఖ్య ఆలోచనలను ప్రస్తావిస్తుంది: 1:21-23 మరియు 2:5లో క్రైస్తవ సువార్త ద్వారా సాధించబడిన సమాధానము; 1:24లో పౌలు యొక్క వ్యక్తిగత నిస్స్వార్థత; 1:25లో పౌలు యొక్క దైవిక ఆజ్ఞ; 1:25-28 మరియు 2:2-4లో సువార్తలో అందించబడిన ప్రత్యక్షత; మరియు 1:29-2:1లో క్రీస్తు పరిచారకుల యొక్క సాధికారత.

*సమాధానము (1:21-23; 2:5).* మొదటిగా, సువార్త ద్వారా కొలస్సయులు అప్పటికే అనుభవించిన సమాధానము మీద దృష్టిపెట్టుట ద్వారా క్రీస్తు పరిచారకుల యొక్క శ్రేష్ఠత్వము మీద పౌలు దృష్టిపెట్టుట ఆరంభించాడు. కొలస్సీ. 1:22, 23లో మనము చదువునట్లు:

> తన సన్నిధిని పరిశుద్ధులుగాను నిర్దోషులుగాను నిరపరాధులుగాను నిలువబెట్టుటకు ఆయన మాంసయుక్తమైన దేహమందు మరణమువలన ఇప్పుడు మిమ్మును సమాధానపరచెను ... మీరు విన్నట్టియు ... ఈ సువార్తవలన ... పౌలను నేను ఆ సువార్తకు పరిచారకుడనైతిని (కొలస్సయులకు 1:22-23).

ఈ వాక్యభాగములో, పౌలు స్పష్టముగా క్రీస్తు మరియు కొలస్సీ విశ్వాసులను దేవునితో సమాధానపరచుటకు క్రీస్తు చేసిన కార్యమును ఉద్ఘాటించాడు. అయితే క్రీస్తు పరిచారకునిగా అతని నుండి "వారు వినిన సువార్త" ద్వారా వారు పొందిన క్రీస్తు ఆశీర్వాదముల వైపుకు కూడా వారి దృష్టిని ఆకర్షించాడు. కొలస్సీలో ఉన్న అబద్ధ బోధకులు ఈ మాధ్యమాల ద్వారా దయ్యములను శాంతింపజేసి దేవునితో సమాధానపడమని ప్రజలను ప్రోత్సహించారు. అయితే వాస్తవంగా చెప్పాలంటే, వారు "సువార్త"గా పిలిచేదానికి రక్షించే శక్తి ఏమాత్రము లేదు గనుక సమాధానమును పొందలేకపోయారు. విరుద్ధంగా, కొలస్సీ విశ్వాసులు పౌలు వంటి దేవుని పరిచారకులు ప్రకటించిన సత్యసువార్త ద్వారా నిజమైన సమాధానమును అప్పటికే అనుభవించారు. వారు క్షమించబడి మరియు క్రీస్తు నీతివస్త్రము ధరించుకొని దేవుని యెదుట నిలువబడ్డారు. పౌలు మాటలలో నమ్మిక యుంచి అబద్ధ బోధలను తిరస్కరించునట్లు ఇది వారిని ప్రోత్సహించింది.

*నిస్స్వార్థత (1:24).* రెండవదిగా, పౌలు తన వ్యక్తిగత నిస్స్వార్థత, సంఘము కొరకు అతడు నిస్స్వార్థముగా అనుభవించిన శ్రమలను గూర్చి మాట్లాడుట ద్వారా సువార్త పరిచర్యను కొనియాడాడు. కొలస్సయులకు 1:24లో అతడు ఈ విధముగా వ్రాశాడు:

> క్రీస్తు పడినపాట్లలో కొదువైన వాటియందు నా వంతు నా శరీరమందు సంపూర్ణము చేయుచున్నాను (కొలస్సయులకు 1:24).

మునుపటి పాఠములో మనము చూసినట్లు, పౌలు శ్రమలు, ముఖ్యముగా చెరసాల అనుభవము, సంఘమునకు ప్రయోజనమును చేకూర్చింది. అది సువార్తకు ఒక బలమైన సాక్ష్యము అందించింది, సంఘమును ప్రేరేపించింది, మరియు క్రీస్తు యొక్క శ్రమలను పరిపూర్ణము చేసింది. విరుద్ధంగా చెప్పాలంటే, కొలస్సీలోని అబద్ధ బోధకులు నిర్బంధించబడలేదు లేదా హింసించబడలేదు. సంఘము పక్షమున శ్రమను అనుభవించుటకు సుముఖత చూపుట ద్వారా, క్రీస్తు యొక్క నిజమైన పరిచారకులను నమ్మాలి మరియు అనుసరించాలి అని పౌలు స్పష్టము చేసాడు.

***ఆజ్ఞ (1:25).*** మూడవదిగా, పౌలు తన యొక్క దైవ ఆజ్ఞను గూర్చి మాట్లాడాడు. కొలస్సీలో స్వయంగా నియమింపబడిన అబద్ధ బోధకుల వలెకాకుండ, పౌలు స్వయంగా ప్రభువు ద్వారా అపొస్తలునిగా నియమించబడ్డాడు. కొలస్సయులకు 1:25లో పౌలు తన యొక్క నియామకమును గూర్చి వివరించాడు.

> దేవుని వాక్యమును సంపూర్ణముగా ప్రకటించుటకు, మీ నిమిత్తము నాకు అప్పగింపబడిన దేవుని యేర్పాటు ప్రకారము, నేను ఆ సంఘమునకు పరిచారకుడనైతిని (కొలస్సయులకు 1:25).

ఇక్కడ మనము చూచుచున్నట్లు, “దేవుని యేర్పాటు ప్రకారము” పౌలు అపొస్తలునిగా సేవించాడు. అతడు దేవుని వాక్యము ప్రకటించాడుగాని, తన సొంత మాటలను కాదు. అతని యొక్క చిన్నతనంలో, పౌలు సంఘమును బహుగా హింసించాడు. అయితే పునరుత్థానుడైన ప్రభువైన యేసు పౌలును దర్శించి, అతనిని మార్చాడు. ఈ సమయంలో, యేసు పౌలును తన అపొస్తలునిగా నియమించాడు, మరియు యేసు పక్షాన మాట్లాడుటకు అతనికి అధికారమును అనుగ్రహించాడు. అనగా పౌలు యొక్క అధికారము కొలస్సీలోని అబద్ధ బోధకుల కంటే చాలా గొప్పదని అర్థం. కొలస్సీ. 2:8లో పౌలు తన బోధనలను అబద్ధ బోధనతో ఈ విధముగా వ్యత్యాసపరచాడు.

> ఆయనను అనుసరింపక మనుష్యుల పారంపర్యాచారమును, అనగా ఈ లోకసంబంధమైన మూలపాఠములను అనుసరించి మోసకరమైన నిరర్థక తత్వ జ్ఞానముచేత మిమ్మును చెరపట్టుకొని పోవువాడెవడైన ఉండునేమో అని జాగ్రత్తగా ఉండుడి (కొలస్సయులకు 2:8).

అబద్ధ బోధకులు “మనుష్యుల పారంపర్యాచారము,” అనగా ఈ లోకసంబంధమైన “మూలపాఠముల” మీద ఆధారపడియున్న వ్యర్థమైన మోసపూరిత బోధనలను కొలస్సయుల యొద్దకు తీసుకొనివచ్చారు. దీనికి భిన్నముగా, అతడు వారికి క్రీస్తు మీద ఆధారపడు దేవుని సత్యమును బోధించాడు.

*ప్రత్యక్షత (1:25-28; 2:2-4).* నాల్గవదిగా, తాను పొందుకొనిన ప్రత్యక్షత అబద్ధ బోధకులు ఉద్ఘాటించిన దాని కంటే ఉన్నతమైనది అని పౌలు గుర్తు చేశాడు. ఉదాహరణకు, కొలస్సయులకు 2:4లోని పౌలు మాటలను వినండి:

> ఎవడైనను చక్కని మాటలచేత మిమ్మును మోసపరచకుండునట్లు ఈ సంగతిని చెప్పుచున్నాను (కొలస్సయులకు 2:4).

అబద్ధ బోధకుల యొక్క మాటలు విశ్వాసులను భ్రమపరచాయని పౌలు వివరించాడు. దీనికి వ్యత్యాసముగా, తన మాటలు సత్యమును వెల్లడిచేస్తాయి, అబద్ధ బోధకుల యొక్క మోసకరమైన మాటల నుండి క్రైస్తవులను తప్పిస్తాయి. వాస్తవంగా చెప్పాలంటే, గలతీయులకు 1:15-18 ప్రకారం, పౌలు అరేబియా ఎడారిలో మూడు సంవత్సరాలు గడిపాడు మరియు దమస్కులో దేవుని ప్రత్యక్షతలు పొందుకున్నాడు. అయితే, అబద్ధ బోధకులు, మానవుల ద్వారా అందించబడిన పారంపర్యాచారాల మీద ఆధారపడ్డారు. కాబట్టి, అబద్ధ బోధకుల కంటే పౌలు ప్రత్యక్షతలు శ్రేష్ఠమైనవి.

ఇప్పుడు, పౌలు ప్రత్యక్షతలు దేవుని నుండి వచ్చాయను విషయం ప్రాముఖ్యమైయున్నది, మరియు అవి కొలస్సీలోని అబద్ధ బోధకుల యొక్క బోధనల వంటి మానవ ఆవిష్కరణలు కాదు. అయితే మరి ముఖ్యంగా, పౌలు యొక్క ప్రత్యక్షతలలోని *విషయములు* కొలస్సీలోని అబద్ధ బోధలు కంటే గొప్పవి. కొలస్సీ సంఘముకు అతడు వ్రాసిన పత్రికలో, పౌలు తన ప్రత్యక్షతలను, దేవుడు తనకు బయలుపరచిన "మర్మములు"గా మరియు "బుద్ధి జ్ఞానముల సంపదగా" వివరించాడు. మరియు పౌలు ఈ సంపదను తన వద్దనే ఉంచుకోలేదు – అది అతడు ప్రకటించిన సువార్త. అవి దేవునితో సమాధానపరచు మరియు ఆయన రాజ్యంలో పాల్గొనుటను గూర్చిన సత్యాలు, ఇవి క్రీస్తు బలియాగము మీద ఆధారపడినవి మరియు, విశ్వాసము ద్వారా పొందుకున్నవిగా ఉన్నాయి. అబద్ధ బోధకులు అందించిన దానికంటే ఈ ప్రకటన ఉత్తమమైనది.

*సాధికారత (1:29-2:1).* ఐదవదిగా, క్రీస్తు పరిచారకుల యొక్క శ్రేష్ఠమైన సాధికారతను గూర్చి పౌలు వ్రాశాడు, దేవుడు తన పరిచారకులకు శక్తి నిచ్చాడు అని చెప్పాడు. పౌలు తన సొంత శక్తి ద్వారా శ్రమించలేదు. బదులుగా, క్రీస్తు అపొస్తలునిగా సేవించుటకు మరియు శ్రమపడుటకు దేవుడు అతనిని బలపరచాడు. పరిశుద్ధాత్మ పౌలుకు అమోఘమైన వరములను అనుగ్రహించాడు, మరియు మాట్లాడుటకు మాటలను మరియు ఆ మాటలు పలుకుటకు అవకాశములను అనుగ్రహించాడు. మరియు అతని సాక్ష్యమును నిర్ధారించుటకు అతనికి ఆశ్చర్యకార్యములను ఆయన ఇచ్చాడు, తద్వారా పౌలు భూమి మీద దేవుని రాజ్యమును వ్యాపింపజేయగలిగాడు. కొలస్సయులకు 1:29లో పౌలు ఈ విధంగా వ్రాశాడు:

> అందు నిమిత్తము నాలో బలముగా, కార్యసిద్ధికలుగజేయు ఆయన క్రియాశక్తిని బట్టి నేను పోరాడుచు ప్రయాసపడుచున్నాను (కొలస్సయులకు 1:29).

పౌలు యొక్క అధికారము, పదాలు మరియు శక్తి దేవుని నుండి కలిగినవి. మరియు కొలస్సీలోని అబద్ధ బోధకులతో పోల్చదగినవి కావు. వారి పరిచర్య మరియు వారి సందేశం శక్తిలేనివి మరియు అర్థం లేనివిగా ఉన్నాయి.

సంగ్రహంగా చెప్పాంటే, క్రైస్తవ సువార్త ద్వారా, వారి నిస్వార్థత ద్వారా, దైవిక నియామకం ద్వారా, వారు పొందిన ప్రత్యక్షత ద్వారా, పరిశుద్ధాత్ముని ద్వారా సాధికారత ద్వారా, క్రీస్తు పరిచారకుల యొక్క శ్రేష్ఠత్వమును గూర్చి పౌలు ఉద్ఘాటించుటను మనం చూశాము.

## క్రీస్తులో రక్షణ యొక్క శ్రేష్ఠత్వము (2:6-23)

స్వయంగా క్రీస్తు యొక్క శ్రేష్ఠత్వమును మరియు ఆయన పరిచారకుల యొక్క శ్రేష్ఠత్వమును ఉద్ఘాటించిన తరువాత, 2:6-23లో క్రీస్తునందు రక్షణ యొక్క శ్రేష్ఠత్వమును ఉద్ఘాటిస్తూ పౌలు కొనసాగించాడు. క్రీస్తులో రక్షణ యొక్క శ్రేష్ఠత్వమును గూర్చి పౌలు చేసిన చర్చ రెండు ప్రధాన భాగాలుగా విభజించబడింది: 2:6-15లో క్రీస్తుతో ఐక్యతగల జీవితము కొరకు అతడు అర్పించిన స్తుతులు, మరియు 2:16-23లో దయ్యపు శక్తుల ఆధీనములో జీవించుటను అతడు ఖండించుట. క్రీస్తుతో ఐక్యతగల జీవితమును మొదటిగా పరిగణిద్దాము.

***క్రీస్తునందు జీవితము (2:6-15).*** క్రీస్తుతో ఐక్యత ద్వారా కలుగు రక్షణలోని కనీసం మూడు లాభములను పౌలు వర్ణించాడు. 2:6-10లో క్రీస్తు యొక్క మంచి మరియు ఉత్తేజపరచు ప్రభుత్వముతో అతడు ఆరంభించాడు. ఈ వచనాలలో, క్రీస్తు మన ప్రభువు గనుక, ఆయనలో మనం విత్తబడి, నిర్మించబడి, బలపరచబడ్డాము గనుక మనం ఆయనకు కృతజ్ఞులమై ఉంటాము అని పౌలు సూచించాడు. అబద్ధ బోధకులను అనుసరించువారు వారు ఆరాధించే ఆత్మీయ శక్తుల బంధకాలలో ఉన్నారు, కాని క్రీస్తు ఆధీనములో ఉన్నవారు ఆయనతో కూడా పాలించు అధికారం కలిగియున్నారు. కొలస్సయులకు 2:9-10లో పౌలు ఈ విధంగా వ్రాశాడు:

> ఏలయనగా దేవత్వముయొక్క సర్వపరిపూర్ణత శరీరముగా క్రీస్తునందు నివసించుచున్నది; మరియు ఆయనయందు మీరును సంపూర్ణులైయున్నారు; ఆయన సమస్త ప్రధానులకును అధికారులకును శిరస్సైయున్నాడు (కొలస్సయులకు 2:9-10).

క్రీస్తుకు "సమస్త ప్రధానులు మరియు అధికారుల"పై దైవిక అధికారము ఉన్నది, మరియు ఆయన అనుచరులు కూడా "ఆయనయందు సంపూర్ణులైయున్నారు." మరియు విశ్వాసులు క్రీస్తుతో ఐక్యపరచబడ్డారు గనుక వారు దైవిక అధికారములో పాలిభాగస్తులు.

రెండవదిగా, 2:11-13లో, మనము క్రీస్తుతో ఐక్యముగా ఉన్నాము గనుక విశ్వాసులు ఆత్మీయ శక్తిని కలిగియున్నారు అని కూడా పౌలు ప్రస్తావించాడు. కొలస్సీ 2:12లో పౌలు వ్రాసిన మాటలను వినండి:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిల్ ను thirdmill.org నందు సందర్శించండి.

> మీరు బాప్తిస్మమందు ఆయనతో కూడ పాతిపెట్టబడినవారై ఆయనను మృతులలోనుండి లేపిన దేవుని ప్రభావమందు విశ్వసించుట ద్వారా ఆయనతోకూడ లేచితిరి (కొలస్సయులకు 2:12).

మనం క్రీస్తుతో ఐక్యపరచబడ్డాము గనుక, మనకు క్షమాపణను అనుగ్రహించు క్రీస్తు మరణములో మాత్రమే పాలిభాగస్తులు కాముగాని, మన ఆత్మలను పునరుజ్జీవపరచు క్రీస్తు పునరుత్థానము మరియు జీవములో కూడా పాలిభాగస్తులమైయున్నాము.

> క్రీస్తుతో మన పునరుత్థానము మనము మన జీవితములను జీవించు విధానము మీద గొప్ప ప్రభావమును చూపుతుంది అని పౌలు సెలవిచ్చుచున్నాడు. మనమిక పాపపు బానిసత్వము క్రింద ఉండముగాని, రోమా. 6 ప్రకారం, నీతికి బానిసలమైయున్నాము. క్రీస్తు మృతులలో నుండి తిరిగిలేచియున్నాడు గనుక, మనము ఆయనతో కూడా సమాధిచేయబడియున్నాము ... మరియు ఆయన నూతన జీవములోనికి లేపబడిన విధముగానే ఇప్పుడు మనము లేచియున్నాము. కాబట్టి, పౌలు ఇలా సెలవిచ్చుచున్నాడు ... అనగా మనము క్రైస్తవులము కాకముందు జీవించిన విధానము, దేవుని ఘనపరచని మరియు దేవుని సంతోషపరచని మన పాత జీవన విధానము, ఇప్పుడు, ప్రక్కన పెట్టబడింది, మరియు యేసు మరణములో నుండి తిరిగిలేచిన విధముగానే మనము నూతన పునరుత్థాన జీవితములోనికి తిరిగిలేచుట ఆరంభించాము.
>
> — డా. ఫ్రాంక్ థెయిల్మాన్

మూడవదిగా, కొలస్సీ. 2:13-15లో, విశ్వాసులు క్రీస్తుతో కూడా ఐక్యత కలిగియున్నారు కాబట్టి, మనము పాప క్షమాపణను పొందుతాము మరియు మన వ్యక్తిగత రక్షణను సంపాదించుకొనుటకు ప్రయత్నించుట నుండి స్వతంత్రులమైయున్నాము. కొలస్సయులకు 2:13-14లో అతడు వ్రాసిన మాటలు వినండి:

> దేవుడు ... మనకు విరోధముగాను నుండిన పత్రమును మేకులతో సిలువకు కొట్టి, ... మన అపరాధములనన్నిటిని క్షమించెను (కొలస్సయులకు 2:13-14).

దేవుని ధర్మశాస్త్రము పతనమైన మానవాళిని మరణపాత్రులుగా ఖండిస్తుంది. కాని క్రీస్తునందు విశ్వాసముంచు ప్రతివారు ఆయన మరణము ద్వారా క్రీస్తుతో ఐక్యపరచబడతారు కాబట్టి, ధర్మశాస్త్రము ఆశించిన మరణమును ఇప్పటికే మనము మరణించియున్నాము. శిక్షావిధి నుండి ఇప్పుడు మనం విడిపించబడునట్లు ఆయన మన శిక్షను అనుభవించాడు.

*దయ్యపు శక్తుల ఆధీనములో జీవితము (2:16-23).* క్రీస్తునందు జీవితమునకు కలుగు ఆశీర్వాదముల వెలుగులో, 2:16-23లో దయ్యపు శక్తుల ఆధీనములో జీవించు జీవితమును ఖండించుట ద్వారా క్రీస్తునందు రక్షణ యొక్క శ్రేష్ఠతను పౌలు ఉద్ఘాటించాడు. ఈ లోకములో ఉన్న దయ్యపు శక్తులను అనుసరించాలని అబద్ధ బోధకులు కొలస్సీలో ఉన్న విశ్వాసులకు పిలుపునిచ్చారు. అయితే ఈ శక్తులకు లోబడే జీవితాలు కేవలం ఈ దుష్ట జీవుల యొక్క క్రూరమైన ఆధీనములో ఉంటాయి. ఇది తీర్పుకు మాత్రమే నడిపించదుగాని, క్రీస్తు అనుగ్రహించు ఆశీర్వాదములను కోల్పోవునట్లు కూడా చేస్తుంది. అంతేగాక, క్రీస్తుతో ఐక్యత ఆత్మీయ బలమును అనుగ్రహిస్తుంది. అయితే క్రీస్తు నుండి దయ్యపు శక్తుల వైపుకు తిరుగు ప్రతి ఒక్కరు క్రీస్తు నుండి ఎడబాటును మరియు ఆత్మీయ బలహీనతను అనుభవిస్తారు. కొలస్సయులకు 2:29లో పౌలు ఈ విధంగా వ్రాశాడు:

> ఆ శిరస్సు మూలముగా సర్వశరీరము కీళ్లచేతను నరముల చేతను పోషింపబడి అతుకబడినదై, దేవునివలన కలుగు వృద్ధితో అభివృద్ధి పొందుచున్నది (కొలస్సయులకు 2:19)

అదనముగా, క్రీస్తుతో ఐక్యత క్షమాపణను అనుగ్రహించి, ఒక వ్యక్తిని ధర్మశాస్త్రము యొక్క శిక్షావిధి నుండి స్వతంత్రులను చేస్తుందిగాని, దయ్యపు శక్తుల బోధనల వైపుకు తిరుగుట కొలస్సయులను సన్యాసత్వము అను మోసములోనికి నడిపించింది. కొలస్సయులకు 2:23లో అటువంటి సన్యాసత్వము యొక్క నిష్ఫలతను గూర్చి పౌలు వ్యాఖ్యానించాడు:

> అట్టివి స్వేచ్ఛారాధన విషయములోను వినయ విషయములోను, దేహశిక్ష విషయములోను జ్ఞానరూపకమైనవని యెంచబడుచున్నవేగాని, శరీరేచ్ఛానిగ్రహ విషయములో ఏమాత్రమును ఎన్నిక చేయదగినవి కావు (కొలస్సయులకు 2:23).

కొలస్సయులలో కనీసం కొంతమందిని, అబద్ధ బోధకుల యొక్క అబద్ధ దేవతలకు లోబడుట కేవలం “దేహశిక్ష మరియు శరీరేచ్ఛానిగ్రహము”లోనికి మాత్రమే నడిపించాయి. పాపమునకు విరోధముగా పోరాడుటకు ఇది నిష్ప్రయోజనముగా ఉన్నది. అటువంటి కఠినమైన జీవనం ఆశీర్వాదములను కలుగజేస్తుంది అని భావించినప్పటికీ, దయ్యములకు ఎవరినీ ఆశీర్వదించే శక్తి లేదు. విరుద్ధంగా చెప్పాలంటే, క్రీస్తులో ఐక్యత బంధకములో నుండి విడుదల కలిగించింది, మరియు విశ్వాసి మీద ఉన్న పాపపు శక్తిని నాశనం చేసింది.

క్రీస్తుతో ఐక్యతగల జీవితమును దయ్యపు శక్తుల ఆధీనములో జీవించు జీవితముతో వ్యత్యాసపరచుట ద్వారా, నిజమైన క్రైస్తవ సువార్తలో వ్యక్తపరచబడిన రక్షణ కొలస్సీలో అబద్ధ బోధకులు అందించిన రక్షణ కంటే ఉన్నతమైనదిగా ఉన్నది అని పౌలు కనుపరచాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిల్ ను thirdmill.org నందు సందర్శించండి.

చివరిగా, క్రీస్తు మరియు ఆయన పరిచారకుల యొక్క శ్రేష్ఠత్వము గూర్చి, మరియు క్రీస్తు సువార్త అనుగ్రహించు రక్షణను గూర్చి చర్చించిన తరువాత, కొలస్సయులకు 3:1-4:6లోని క్రైస్తవ జీవనము యొక్క శ్రేష్ఠత్వమును గూర్చి పౌలు చర్చించాడు. ఈ భాగములో, అబద్ధ బోధకులు బోధించే జీవనశైలి కంటే క్రైస్తవ జీవనశైలి చాలా నైతికమైనదని పౌలు వివరించాడు.

## క్రైస్తవ జీవనము యొక్క శ్రేష్ఠత్వము (3:1-4:6)

కొలస్సీలోని అబద్ధ బోధకులు నైతికంగా జీవించుట పట్ల చాల శ్రద్ధ చూపినవారిగా ఉన్నారు. అన్నిటికంటే, శరీరేచ్ఛలకు దూరంగా ఉండడమే కఠినమైన వారి జీవనము యొక్క లక్ష్యమై ఉంది. ఈ కారణము చేత, వారి నైతిక ప్రామాణికతలు లేక లక్ష్యములు కొలస్సీలోని క్రైస్తవ సంఘమునకు ఆకర్షణీయముగా అనిపించాయి. అయితే ఒక సమస్య ఉన్నది. సరళంగా చెప్పాలంటే, సన్యాసత్వం లేక శరీరేచ్ఛానిగ్రహము పనిచేయదు. సత్యమేమిటంటే, పతనమైన మానవులకు పాపమును ఎదిరించే శక్తి లేదు. కాబట్టి, పాపమును నివారించడానికి ఎంత కష్టపడినా, ఎల్లప్పుడు మనం ఓడిపోతాము. నైతికముగా జీవించుటకు, దేవుడు మనకు అనుగ్రహించిన నైతిక ప్రామాణికతలకు విధేయత చూపుటకు, మనము మన కంటే బలమైన ఒకదాని మీద ఆధారపడవలసియున్నది.

కొన్ని మార్గాలలో, క్రైస్తవ జీవనశైలిని గూర్చిన పౌలు యొక్క బోధన, అబద్ధ బోధకుల యొక్క బోధనను ప్రతిబింబిస్తుంది. వాస్తవానికి, భూసంబంధమైన వాటిమీద కాకుండ పరసంబంధ, ఆత్మ సంబంధమైన వాటిమీద మనస్సు పెట్టాలని కూడా పౌలు చెప్పాడు. కొలస్సయులకు 3:2లో అతని మాటలను వినండి:

> పైనున్న వాటిమీదనేగాని, భూసంబంధమైనవాటిమీద మనస్సు పెట్టుకొనకుడి (కొలస్సయులకు 3:2).

పౌలు ఆలోచన ప్రకారం, భూసంబంధమైన విషయాలకంటే పరసంబంధ, ఆత్మీయ సంబంధమైన విషయాల మీద మనం మనస్సు పెట్టాలి. ఈ దృక్పథాన్ని శరీరేచ్ఛానిగ్రహమును గూర్చి బోధించే బోధకులు కూడా కలిగియున్నారు. అలాగే, శరీరేచ్ఛానిగ్రహమును బోధించే బోధకుల వలె, పౌలు కూడా శరీరేచ్ఛలను గూర్చి బలంగా బోధించాడు. ఉదాహరణకు, కొలస్సయులకు 3:5లో, పౌలు ఈ విధంగా వ్రాశాడు:

> భూమిమీదనున్న మీ అవయవములను, అనగా జారత్వమును, అపవిత్రతను, కామాతురతను, దురాశను, విగ్రహారాధనయైన ధనాపేక్షను చంపివేయుడి (కొలస్సయులకు 3:5).

శరీరేచ్ఛలు చెడ్డవి అని చెప్పుచు పౌలు కూడా అబద్ధ బోధకుల బోధనను అంగీకరించాడు. అయితే, పౌలు చేసిన బోధనలలో కొన్ని అబద్ధ బోధకుల బోధలను పోలినవిగా ఉన్నప్పటికీ, పాపమును ఎలా నివారించాలి మరియు అనేక ఇతర విషయముల విషయములో అతడు అసమ్మతి వ్యక్తపరచాడు.

మరియు వారు ప్రకటించిన విషయములలో ఉన్న హాస్యమును అతడు ఎత్తి చూపాడు. ఉదాహరణకు, కొలస్సీలోని అబద్ధ బోధకులు పరలోక సంబంధమైన విషయముల పట్ల భక్తి కలిగియుండాలని పిలుపునిచ్చినప్పటికీ, ఆ లక్ష్యమును సాధించుటకు వారు తరచుగా భూసంబంధమైన విషయముల మీద దృష్టిపెట్టారు అని పౌలు గుర్తుచేశాడు. వారి ఉపదేశములను గూర్చి ఇలా మాట్లాడుతూ కొలస్సీ. 2:21లో పౌలు అబద్ధ బోధకుల ఉపదేశములను వెక్కిరించిన విధానమును వినండి:

> పట్టుకొనవద్దు! రుచిచూడవద్దు! ముట్టవద్దు! (కొలస్సయులకు 2:21).

సన్యాసులు ఆత్మ సంబంధమైన విషయాలను సూచిస్తున్నట్లు పేర్కొనినప్పటికీ, వారి బోధనలు భూసంబంధమైన విషయాల మీద దృష్టిపెట్టాయి. సన్యాసులు వారి యొక్క సన్యాసత్వ పద్ధతులలో మునిగి తేలుతున్నట్లు కనిపిస్తున్నపటికీ, నిజముగా పరసంబంధమైన, ఆత్మ సంబంధమైన విషయాలను నొక్కి చెప్పే విషయంలో తప్పిపోయారు. వారి లక్ష్యము ఆత్మసంబంధమైనప్పటికీ, వారి ప్రయత్నాలన్నీ భూసంబంధమైన విషయాలలో మునిగిపోయాయి. దీనికి భిన్నముగా, ఆత్మీయ ప్రాముఖ్యతగల విషయముల మీద విశ్వాసులు దృష్టిపెట్టి వాటి కొరకు కనిపెట్టుకొను మార్గమును పౌలు బోధించాడు. వారు తమ భూసంబంధమైన పాపములను నివారించవచ్చు, గాని ఆ లక్ష్యమును ఎలా సాధించాలో అతడు వారికి నేర్పాడు. కొలస్సయులకు 3:9-11లో అతడు పలికిన మాటలు వినండి:

> ఏలయనగా ప్రాచీన స్వభావమును దాని క్రియలతో కూడ మీరు పరిత్యజించి, జ్ఞానము కలుగు నిమిత్తము దానిని సృష్టించినవాని పోలిక చొప్పున నూతన పరచబడుచున్న నవీన స్వభావమును ధరించుకొనియున్నారు (కొలస్సయులకు 3:9-11)

నైతిక జీవనముకు తాళపు చెవి ఇదే అని పౌలు వివరించాడు: విశ్వాసులు క్రీస్తులో ఐక్యపరచబడ్డారు – క్రీస్తు "అందరిలో" ఉన్నాడు. మరియు క్రీస్తుతో ఈ ఐక్యత ద్వారా, మనము మన "ప్రాచీన స్వభావమును" ఒక వస్త్రము వలె తీసివేసి, "నవీన స్వభావమును" ధరించుకొనియున్నాము, అనగా "నూతనపరచబడ్డాము." కొలస్సీలో ఉన్న అబద్ధ బోధకులు నిజమైన విశ్వాసులు కారు. వారు ధరించుకొనుటకు ఒక నూతన స్వభావము లేదు. వారు సువార్తను నమ్మనందున క్రీస్తుతో ఐక్యపరచబడలేదు. వారికి నవీన స్వభావములు లేవు, మరియు వారు దేవుని ద్వారా పునరుద్ధరించబడలేదు. తత్ఫలితంగా, పాపమును నివారించాలన్న వారి ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. అయితే, విశ్వాసులు, క్రీస్తుతో ఐక్యపరచబడినందున దేవుని యొక్క నైతిక ప్రమాణాలకు విధేయత చూపే శక్తి పొందారు. కాని పౌలు ఈ ఆలోచనతో ముగించలేదు. బదులుగా, విశ్వాసులు నవీన స్వభావమును ధరించుకొనినప్పుడు విశ్వాసులు జీవించగల కొన్ని ఆచరణాత్మక మార్గములను గూర్చి కూడా అతడు కొన్ని సూచనలు ఇచ్చాడు. కొలస్సయులకు 3:12లో అతడు ఇచ్చిన హెచ్చరికలను వినండి:

> కాగా, దేవునిచేత ఏర్పరచబడినవారును పరిశుద్ధులును ప్రియులునైనవారికి తగినట్లు, మీరు జాలిగల మనస్సును, దయాళుత్వమును, వినయమును, సాత్వికమును, దీర్ఘశాంతమును ధరించుకొనుడి (కొలస్సయులకు 3:12).

కఠినమైన, అపాయకరమైన శరీరేచ్ఛానిగ్రహముతో కూడిన సన్యాసత్వమును పాటించుట ద్వారాగాక, దయ, కనికరము, వినయము, సహనము మరియు సాత్వీకము అను పరలోక, ఆత్మీయ సుగుణములను ఉద్ఘాటించుట ద్వారా నైతిక జీవనములో విశ్వాసులు సాఫల్యత పొందగలరు. అబద్ధ దేవతల యొక్క కోరికలను తీర్చుటకు ప్రయత్నించుటకు బదులుగా జీవితము యొక్క ఈ విషయముల మీద మనము దృష్టిపెట్టవలసియున్నది. నైతిక జీవనము జీవించుటకు పౌలు యొక్క వ్యూహము అబద్ధ బోధకులు అమలుచేసిన వాటికంటే రెండు ముఖ్యమైన మార్గాలలో శ్రేష్ఠమైనదిగా ఉంది: మొదటిగా, ఇది మన స్వశక్తి మీద గాక దేవుని మీద ఆధారపడుతుంది గనుక ప్రభావవంతమైనది. రెండవదిగా, పాపము మరియు భూసంబంధమైన విషయాల మీద గాక సానుకూల మరియు ఆత్మీయ విలువలపై దృష్టి పెడుతుంది గనుక ఇది ప్రభావంతమైనది. మరియు తుదకు పౌలు వ్యూహము పనిచేసింది. పాపముకు వ్యతిరేకంగా పోరాడలేని సన్యాసత్వ ఆచారాలవలె గాక, పౌలు పద్ధతి నైతిక జీవనమును సాధ్యపరచినదిగా ఉన్నది.

> పరిశుద్ధాత్మ విశ్వాసి యొక్క జీవితములో నివాసము చేస్తాడు అనునది క్రొత్త నిబంధనలోని గొప్ప సత్యములలో ఒకటైయున్నది. మీయందు క్రీస్తు, క్రీస్తు మీలో నివసించుటను గూర్చి పౌలు సువార్త ప్రకటించుచున్న ఒక అత్యంత అమోఘమైన వాక్యభాగమును నేను గమనించాను. ఇతర సందర్భములలో క్రీస్తు ఆత్మ విశ్వాసిలో జీవించుటను గూర్చి అతడు మాట్లాడాడు ... మరియు దీనికి అనేక అంతర్భావములు ఉన్నవి. మనము ఎన్నడును ఒంటరివారము కాము, మనలో ఎల్లప్పుడూ ఏదో ఒకటి ఉన్నది, అది మనలో నివసించుచున్న క్రీస్తు. మనము ఎన్నడును సంపూర్ణముగా శక్తిహీనులము కాము. పునరుత్థానుడైన క్రీస్తు శక్తి, అనగా ఆయన ఆత్మ మనలో నివసించుచున్నాడు. మనము ఎన్నడును ఆత్మ ఫలము లేనివారము కాము — ఆత్మ ఫలము మనలో నుండి ఫలించి ఎదుగుతుంది. మరియు ఆ పరివర్తన శక్తి మనలో ఉన్నది, మరియు క్రైస్తవ జీవితమును జీవించుటకు మనము మన సొంత శక్తి మీద ఆధారపడవలసిన పని లేదు; అదే పరిశుద్ధాత్మ ద్వార క్రీస్తు మనకు అనుగ్రహించు బలమును ఉపయోగించుట ద్వారా మనము దీనిని చేయగలము.
>
> — డా. పీటర్ వాల్కర్

పౌలు కొలస్సయులకు వ్రాసిన ఈ క్లుప్త పత్రిక ద్వారా, పౌలు తన పత్రికను అబద్ధ బోధకుల యొక్క విగ్రహారాధనతో కూడిన అబద్ధ బోధలను మరియు నీతిని అన్వేషించుటకు అనుసరించు ప్రభావరహితమైన మార్గములను గూర్చి మాట్లాడుటకు రూపొందించాడు అని మనము చూడవచ్చు. దీనికి భిన్నముగా, పౌలు కొలస్సీ విశ్వాసులను దీవించి, వారిని ప్రోత్సహించి, క్రైస్తవ్యము యొక్క శ్రేష్ఠత్వమును ప్రకటించాడు. ప్రభువుగాను, రాజుగాను అతడు క్రీస్తును సమర్థించి, క్రీస్తు పరిచారకుల యొక్క శ్రేష్ఠత్వమును తెలియపరచాడు. క్రీస్తులో రక్షణకు సాటిలేని విలువను మరియు క్రైస్తవ జీవనము ద్వార పాపముపై విజయం సాధించుటను గూర్చి కూడా అతడు ప్రకటించాడు. ప్రతి విషయంలో, అబద్ధ బోధకులు వాగ్దానం చేసినదానిని కేవలం క్రీస్తు మాత్రమే ఇవ్వగలడని స్పష్టం చేశాడు.

పౌలు కొలస్సయులకు వ్రాసిన పత్రిక యొక్క నేపథ్యమును, ఆకృతి మరియు విషయసూచికను ఇంతవరకు మనం పరిశీలించాము గనుక, ఇప్పుడు మన మూడవ అంశమును పరిశీలిద్దాము: పౌలు కొలస్సయులకు వ్రాసిన పత్రిక యొక్క ఆధునిక అనువర్తనము. ఆధునిక క్రైస్తవులముగా మనము పౌలు కొలస్సయులకు బోధించిన విషయములను మన జీవితములకు ఏ విధముగా అనువర్తించుకోగలము?

## ఆధునిక అనువర్తనము

---

పౌలు బోధనలను మన ఆధునిక జీవితములకు అనువర్తించుకొనుటకు అనేక సరియైన మార్గములు ఉన్నప్పటికీ, పౌలు కొలస్సయులకు తాను వ్రాసిన పత్రికలో ఉద్ఘాటించిన రెండు రకముల అనువర్తనములను మనము ఇక్కడ ఉద్ఘాటిద్దాము. మొదటిగా, కేవలం క్రీస్తుకు మాత్రమే విధేయులుగా ఉండు అవసరతను మనము పరిగణిద్దాము. మరియు రెండవదిగా, అనుదినము ఆత్మీయ విషయముల మీద దృష్టిపెట్టుట యొక్క విలువను మనము చూద్దాము. కేవలం క్రీస్తుకు మాత్రమే విధేయత చూపించవలసిన అవసరతను మొదటిగా చూస్తూ ఆరంభిద్దాము.

### క్రీస్తుకు విధేయత

కొలస్సీ సంఘములో, అబద్ధ బోధకులు క్రీస్తు ఆరాధనను ఇతర ఆత్మీయ శక్తుల యొక్క ఆరాధనతో మిళితం చేయమని విశ్వాసులను ప్రోత్సాహించారు. ఈ ఇతర ఆత్మీయ శక్తులు దయ్యములుగా ప్రస్తావించబడనప్పటికీ, వాస్తవానికి వారు కలిగియున్న ఏ శక్తియైనా, వారి ఆరాధికులకు కలిగిన ఏ ప్రయోజనమైనా, దయ్యాలకు సంబంధించినదే. కాబట్టి, అయితే ఈ శక్తులు దయ్యాలైనా, లేదా మూలపాఠములైనా లేదా దేవదూతలైనా, కొలస్సయులు వారిని ఆరాధించియుండకూడదు.

విచారకరముగా, మొదటి శతాబ్దము యొక్క సామాజిక వాతావరణము మిగిలిన శక్తులందరి మీద క్రీస్తు యొక్క ఔన్నత్యమును గుర్తించుట కొలస్సయులకు కష్టతరము చేసింది. మొదటి శతాబ్దములో, రోమా సామ్రాజ్యములో బహుదేవతారాధన ఎంతో ప్రఖ్యాతిగాంచింది. అనగా, బహుమంది దేవతలు

మరియు ఆత్మీయ శక్తులు ఉన్నారని ప్రజలు నమ్మారు. మరియు ఎక్కువ పట్టణములు, నగరములు మరియు పల్లెలు అనేక దేవతల ఉనికిని అధికారికముగా గుర్తించాయి మరియు అనేక దేవతల యొక్క ఆరాధనను ప్రోత్సహించాయి. ఆ సమయములో రోమా సామ్రాజ్యములోని అనేకమంది ప్రజలకు, ప్రాముఖ్యమైన దేవతలైన ద్యుపతి వంటివారిని ఆరాధించుట సహజమే, కాని అనేక ఇతర స్థానిక దేవతలను మరియు మరిన్ని గృహదేవతలను కూడా వారు ఆరాధించేవారు. కాబట్టి, ఆదిమ క్రైస్తవులు కూడా ఇతర దేవతలను ఆరాధించాలని వారి మీద ఎంతో సామాజిక ఒత్తిడి ఉండేది.

వాస్తవానికి, మొదటి శతాబ్దంలో క్రైస్తవులు అన్యదేవతలను గుర్తించి వారిని ఆరాధించుటకు తిరస్కరించారు గనుక రోమా సామ్రాజ్యం క్రైస్తవులను హింసించుట ఆరంభించింది. ముఖ్యముగా కరవు, రోగములు, మరియు ఆర్థిక లోటు పరిస్థితులు సామ్రాజ్యములో ఎదురైనప్పుడు క్రైస్తవులు దేవతలకు కోపము పుట్టించుచున్నారని ప్రజలు వారిని నిందించేవారు. ఇప్పుడు, చాలా వరకు, క్రైస్తవులు క్రీస్తును పూజించుట మానివేయాలని రోమా అధికారులు కోరలేదుగాని — ఈయన ఎక్కువ భద్రతను కలిగించిన మరొక దేవుడు అని భావించారు — వారు రోమీయుల దేవతలను కూడా ఆరాధించాలని చెప్పారు. మొదటి శతాబ్దపు రోమీయుల దృష్టికోణములో నుండి, అనేక దేవతలను ఆరాధించుటయే జ్ఞానయుక్తమైన పనిగా ఉండేది. అయితే క్రీస్తు మాత్రం ఆయనకే విధేయత చూపాలని, ఆయననే ఆరాధించాలని కోరాడు. స్త్రీ పురుషులు క్రీస్తును సేవించినప్పుడు, వారు మరి దేనిని ఆరాధించగలిగేవారు కాదు. అందువలనే కొలస్సయులు క్రీస్తునందు తాము కలిగియుండిన విశ్వాసములో నిలకడగా ఉండాలని పౌలు నొక్కి చెప్పాడు. కొలస్సయులకు 1:22-23లో అతడు ఇలా వ్రాశాడు:

> తన సన్నిధిని పరిశుద్ధులుగాను నిర్దోషులుగాను నిరపరాధులుగాను నిలువబెట్టుటకు [క్రీస్తు] మాంసయుక్తమైన దేహమందు మరణమువలన ఇప్పుడు మిమ్మును సమాధానపరచెను - పునాదిమీద కట్టబడినవారై స్థిరముగా ఉండి, ఈ సువార్తవలన కలుగు నిరీక్షణనుండి తొలగిపోక, విశ్వాసమందు నిలిచియుండినయెడల ఇది మీకు కలుగును (కొలస్సయులకు 1:22-23).

మనం క్రీస్తుకు నమ్మకముగా ఉండకపోతే, మనం నిజముగా దేవునితో సమాధానపరచబడలేదని రుజువు చేస్తాము. మరియు మనం దేవునితో సమాధానపరచబడపోతే, సువార్తలో ఉన్న నిరీక్షణలో మనం పాలుపొందుకోలేము. సులువైన మాటలలో, సృష్టి యొక్క సర్వోన్నతమైన రాజుగా మనము క్రీస్తుకు మాత్రమే నమ్మకముగా ఉండకపోతే, మనము రక్షణపొందలేము. క్రీస్తు యెడల మనము చూపు విధేయత కలిగిన భక్తి యొక్క రకము చాలా ప్రాముఖ్యమైయున్నది.

మన ఆధునిక ప్రపంచము ఎల్లప్పుడు ఆరాధించుటకు అన్యదేవతలను ప్రతిపాదిస్తూ, క్రీస్తు పట్ల మనకున్న విధేయతను సవాలు చేస్తుంది. తూర్పు మతములైన చైనాలోని మూడు శాస్త్రీయ మతాలలో ఒకటైన టావొయిజం; భారతదేశంలోని ఆధిపత్య మతమైన హిందూమతం; మరియు జపాన్ యొక్క సాంప్రదాయ మతమైన షిన్టో మతములో బహుదేవతారాధనను మనము కనుగొనవచ్చు. మరియు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిల్ ను thirdmill.org నందు సందర్శించండి.

పాశ్చాత్య లోకములో, మనము సాతానువాదము మరియు భూతవైద్యము వంటి అనేక రకముల "ఆత్మీయత"ను చూస్తాము, మరియు సాంప్రదాయిక తూర్పు మతములు ఇప్పుడు సాధారణమైపోయాయి. అదే సమయములో, ఆధునిక సమాజములలో, దేవుని మీద మరియు క్రీస్తు మీద ఉన్న విశ్వాసము అంతటిని విడిచిపెట్టమని క్రైస్తవుల మీద తరచుగా ఒత్తిడి కలుగుతుంటుంది. క్రైస్తవ మతం చాలాసార్లు, వైజ్ఞానిక శాస్త్రము యొక్క పరిశీలనలో నిలువబడలేని ఆదిమ అనాగరిక నమ్మకముగా ఎగతాళి చేయబడుతుంది. ఎక్కువ విద్యనభ్యసించినవారి మధ్య ఇది ఎక్కువగా ప్రచిలితమైయున్నది.

ఇతర సందర్భాలలో, ఆధునిక సమాజం యొక్క తాత్విక సాపేక్షవాదం మతసహనం మీద బలమైన పట్టుదలకు దారితీస్తుంది. తత్ఫలితంగా, సత్యము మరియు రక్షణను గూర్చిన ప్రత్యేకమైన వాదనలన్నీ ఖండించబడ్డాయి. క్రైస్తవులను చాలాసార్లు అహంకారము మరియు సామరస్యలేమిగలవారని నిందించేవారు మరియు క్రైస్తవ్యమైనా, లేక ఇతర మతమైనా ఏదో ఒకదానిని అనుసరించునట్లు ఇతరులను ప్రోత్సహించమని సమాజము వారిని ఒత్తిడి చేసేది. అయితే ఒత్తిడులన్నీ సంఘము వెలుపల నుండి మాత్రమే రావు. ఉదాహరణకు, లేఖనము యొక్క అధికారము పట్ల తమ సమర్పణ నుండి వైదొలగిన సంఘములలో, స్త్రీ దేవత రూపముపొందిన "జ్ఞానము" లేక సోఫియను ప్రజలు ఆరాధించేవారు. క్రైస్తవులని చెప్పుకొనువారి మధ్య కూడా, మతములన్నీ — అనగా క్రీస్తును తిరస్కరించు మతములు కూడా — రక్షణ పొందుటకు అర్హమైన మతములే అని బోధించు బోధకులను కనుగొనుట సర్వసాధారణమైన విషయముగా ఉండేది.

వాస్తవానికి నేటి మన పరిస్థితులు మొదటి శతాబ్దపు కొలస్సీ ప్రజల పరిస్థితుల కంటే భిన్నమైనవి ఏమి కావు. ఏదో ఒక విధముగా, క్రీస్తు యెడల మాత్రమే విధేయత చూపు మన ధోరణి నుండి రాజీపడుటకు మనము ఒత్తిడిని ఎదుర్కొంటాము. ఈ ఒత్తిళ్లు ఇతర మతములను మరియు దేవతలను అర్హమైనవిగా అంగీకరించుట లేక ఈ ఇతర విశ్వాసముల యొక్క బోధలను మన క్రైస్తవ విశ్వాసముతో కలగలుపునట్లుగాను ఉండవచ్చు. ఈ ఒత్తిళ్లు మన ప్రభుత్వము నుండి, మన విశ్వవిద్యాలయాలు మరియు పాఠశాలల నుండి, మన పొరుగువారు మరియు స్నేహితుల నుండి, మన కుటుంబముల నుండి, లేక కొన్నిసార్లు, మన సొంత సంఘ నాయకుల నుండి ఎదురవ్వవచ్చు. అయితే నిజమైన క్రైస్తవ విశ్వాసము, యేసు ప్రకటించిన మరియు పౌలు బోధించిన విశ్వాసము కలిగియుండుటకు క్రీస్తు పట్ల మనము కలిగియున్న ఏకైక భక్తి బలముగా ఉండాలని పౌలు కొలస్సయులకు వ్రాసిన పత్రిక స్పష్టము చేస్తుంది. లోకము మనకు అపాయమును తలపెట్టినప్పుడు కూడా, క్రీస్తు మాత్రమే ఆరాధనకు యోగ్యుడు అని, మరియు ఆయనలో మాత్రమే నిత్య రక్షణ ఉన్నది అని మనము ఉద్ఘాటించాలి. కేవలం క్రీస్తు యెడల మాత్రమే విధేయతలో స్థిరంగా ఉండాలి.

క్రీస్తుకు మాత్రమే విధేయత కలిగియుండుటతో పాటుగా, పౌలు కొలస్సయులకు వ్రాసిన పత్రిక రెండవ రకమైన ఆధునిక అనువర్తనము కొరకు కూడా పిలుపునిస్తుంది: మన జీవితములలో అనుదినము ఆత్మీయ విషయముల మీద దృష్టిపెట్టుట యొక్క విలువ. భూసంబంధమైన విషయముల

మీద దృష్టిపెట్టుట కొంత విలువను కలిగించునప్పటికీ, మన హృదయములను పరసంబంధమైన, ఆత్మీయ విషయముల మీద నిలుపుట ద్వారా క్రైస్తవ జీవితమును మనము ఆశ్రయించినప్పుడు మనము గొప్ప మేలును పొందుతాము.

## ఆత్మీయ దృష్టి

క్రీస్తును మనము విశ్వసించినప్పుడు, అద్భుతములు జరుగుతాయి. దేవుని ఆత్మ కార్యము ద్వారా, మనలో మన ఆత్మలు నూతనపరచబడతాయి. మనం విశ్వాసంలోకి రాకమునుపు, అంతరంగంలో మనం చచ్చితిమి, దేవునికి సానుకూలంగా స్పందించలేకపోతిమి. మనం దేవునికి వ్యతిరేకంగా పాపం చేసి ఆయన తీర్పుకు అర్హులము గనుకనే ఆయన శత్రువులము కాదుగాని, మనం ఆయనను ద్వేషించి ఆయనకు లోబడలేదు గనుక ఆయనకు శత్రువులముగా ఉన్నాము. అయితే దేవుడు మనలను ఎంతో ప్రేమించుచున్నాడు కాబట్టి, ఆయన శత్రువులుగా మనము కొనసాగుటకు ఆయన అనుమతించక, మన ఆత్మలను నూతనపరచుటకు పరిశుద్ధాత్మను పంపియున్నాడు. ఈ జీవితములో మనము ఎన్నడును పూర్ణతను చేరలేకపోయినప్పటికీ, భూమి మీద మన జీవితకాలమంతా వ్యాపించు అంతరంగ నూతనీకరణ ప్రక్రియలో మనము ఎల్లప్పుడూ కొనసాగుచున్నాము. మరలా మరలా, మన పాపమును మనము ఒప్పుకొని, మన ప్రభువుకు సమర్పించుకుంటాము. ఈ కారణము చేత, మన రక్షణ భూసంబంధమైన వాటిమీద ఆధారపడదుగాని, పునరుద్ధరించబడిన మన ఆత్మల యొక్క ఆత్మీయ వాస్తవికతల మీద మరియు క్రీస్తుతో మన ఐక్యత మీద ఆధాపడి ఉంటుంది. మరియు ఈ కారణము చేత, భూసంబంధమైన విషయముల మీద తక్కువ దృష్టిని మరియు ఆత్మీయ విషయముల మీద ఎక్కువ దృష్టిని పెట్టమని పౌలు కొలస్సయులను ప్రోత్సహించుట నేడు మన కొరకు దేవుని వాక్యమైయున్నది.

> సంఘము పరలోక విషయముల మీద దృష్టిపెట్టునట్లు చేయుట అతడు తన పత్రికను వ్రాయుటలో ఒక ప్రత్యేకమైన మలుపు మీద ఆధారపడియుంటుంది. మీరు కొలస్సీ సంఘమునకు అతడు వ్రాసిన విధానమును చూసిన యెడల, మొదట అతడు వారికి శుభములు తెలుపుతాడు, వారి చుట్టూ వారు గమనించుచున్న విషయములను గూర్చి, తత్వములను గూర్చి, మత ఆచారములను గూర్చి వ్రాస్తాడు, తరువాత వాటన్నిటిని అతడు క్రీస్తు చేసిన కార్యముతో, వారిలో క్రీస్తు పూర్తి చేసిన కార్యముతో అనుసంధానము చేస్తాడు. మరియు సమస్తమునకు ఆదిసంభూతుడైన క్రీస్తుపై గురి ఉంచుట ద్వారా, ఈ నూతన జీవితమును జీవించుటకు ఇప్పుడు అతడు వారిని ప్రోత్సహించుచున్నాడు. ఆయన మీద తమ కన్నులనుంచి వారు నూతనమైనవారిగా మార్పు చెందారు. మరొక మాటలో, మీ కన్నులు క్రీస్తుపై పరిపూర్ణముగా ఉంటే, అప్పుడు మీరు ఈ నూతన జీవితములో జీవించునట్లు

> ప్రోత్సహించబడతారు, ఎందుకంటే భవిష్యత్ మహిమ ఉన్నది, మనమంతా వెళ్లుచున్న ఒక భవిష్యత్ స్థలము ఉన్నది.
>
> — పాస్టర్ జాన్సన్ ఒని

విశ్వాసములోనికి రాని వారిని గూర్చి వేదాంత విద్యార్థులు "పునరుద్ధరించబడనివారు" అని చెబుతారు. విరుద్ధంగా, "పునరుద్ధరించబడుట" అను పదము విశ్వాసము గలవారికి వర్తించబడుతుంది. ఈ పదాలు ఒక వ్యక్తి యొక్క ఆత్మీయ లేదా ప్రాణ స్థితిని గుర్తిస్తుంది. పునరుద్ధరించబడకపోవుట అనగా ఆత్మీయంగా చచ్చిపోవుట, మరియు పునరుద్ధరించబడుట అనగా ఆత్మీయంగా సజీవంగా బ్రతుకుట. పునరుద్ధరించబడని వారు పాపము వలన దేవుని ఉగ్రతలో ఉన్నారు. అదే విధంగా, వారికి నైతిక సామర్థ్యం లేదు, అనగా దేవుడు నైతికంగా పరిశుద్ధముగా ఎంచిన విషయాలను వారు చేయలేరు. క్లుప్తంగా, పునరుద్ధరించబడనివారు రక్షింపబడలేదు, మరియు వారు తమను తాము రక్షించుకొనలేరు.

అయితే, పౌలు కొలస్సయులకు వ్రాసిన పత్రికలో ఉద్ఘాటించినట్లు, పునరుద్ధరణపొందిన ప్రజలందరి జీవితములలో దేవుడు పాలుపంచుకుంటాడు. ఆయన ఆత్మ శక్తి ద్వారా, వారు పునరుద్ధరించబడిన వారు. దేవుని ధర్మశాస్త్రము ప్రకారం తమ పాపముల కొరకు మృతినొందిన క్రీస్తుతో ఐక్యపరచబడినందున వారు క్షమించబడ్డారు. అంతేగాక, పునరుద్ధరించబడిన వారి ఆత్మలు నైతిక సామర్థ్యాన్ని మరియు నైతిక ఆశను కలిగియుంటాయి గనుక వారు దేవునికి లోబడతారు, అదే విధంగా దేవునికి లోబడాలని ఆశిస్తారు. మన రక్షణ దేవుడు మనలో స్వయంగా కలిగించు అంతరంగ ఆత్మీయ మార్పు మీద ఎంత వరకు ఆధారపడుతుందో అంచనావేయుట అసాధ్యమైయున్నది. పునరుద్ధరణ మనలను నూతన ప్రజలుగా చేస్తుంది. మనము కేవలం క్షమించబడనేలేదు; మనము పరివర్తన కూడా చెందాము. కొలస్సీ. 2:13లో నిజమైన విశ్వాసులలో కలుగు మార్పును పౌలు వర్ణిస్తూ, ఇలా వ్రాశాడు:

> మరియు అపరాధముల వలనను, శరీరమందు సున్నతిపొందక యుండుటవలనను, మీరు మృతులై యుండగా, మన అపరాధములనన్నిటిని క్షమించి, [క్రీస్తు]తోకూడ మిమ్మును జీవింపచేసెను (కొలస్సయులకు 2:13).

ఒకప్పుడు మనం పాపములో చచ్చినవారుగా ఉన్నాము, అనగా మనం దేవుని ఉగ్రతకు పాత్రులంగా ఉన్నాము. కాని దేవుడు మనలను సజీవులుగా చేసి మన పాపములను క్షమించాడు. మనకు ఏ విధమైన నిజమైన నైతిక సామర్థ్యత లేక ఆశ లేని విధముగా ఒకప్పుడు మనము మరణించియుంటిమి. అయితే మరల, దేవుడు మనలను సజీవులుగా చేశాడు. తత్ఫలితంగా, మంచిని కోరి మంచిని చేసే సామర్థ్యం ఇప్పుడు మనకు ఉంది. మనం ఆత్మీయంగా చనిపోయినప్పుడు — పునరుద్ధరణచెందక మునుపు మరియు రాజైన క్రీస్తుతో ఐక్యపరచబడక మునుపు — ఆత్మీయ విషయాల మీద లేదా “పరసంబంధమైన వాటిమీద” మనస్సు పెట్టినా అది నిష్ఫలమే. అయితే మనము ప్రస్తుతము పునరుద్ధరణచెందియున్నాము గనుక, మన జీవితములను ఒక నూతన దిశలలో

నడిపించుటకు మనము పిలువబడితిమి. మన ఆత్మలు నూతనపరచబడినవి. భూసంబంధమైన విషయముల మీద నుండి పరసంబంధమైన విషయముల మీదికి మన దృష్టిని మళ్లించుట మన కొరకు అత్యంత ప్రయోజనకరమైన విషయమైయున్నది అని మనము గుర్తిస్తాము. ఇందుమూలముగానే కొలస్సీ. 3:1-2లో పౌలు కొలస్సయులకు ఈ ఉపదేశమునిచ్చాడు:

> మీరు క్రీస్తుతోకూడ లేపబడినవారైతే పైనున్న వాటినే వెదకుడి, అక్కడ క్రీస్తు దేవుని కుడిపార్శ్వమున కూర్చుండియున్నాడు. పైనున్న వాటిమీదనేగాని, భూసంబంధమైనవాటిమీద మనస్సు పెట్టుకొనకుడి (కొలస్సయులకు 3:1-2).

మనం పైనున్న క్రీస్తు కుడిపార్శ్వమున కూర్చుండియున్నాము గనుక, పరసంబంధమైన విషయాల మీద మనం మనసు పెట్టాలి. క్రీస్తు ఈ విశ్వముపై నిజమైన అధికారిగా ఉన్నాడు అని ఇప్పుడు మనకు తెలుసు. ఆయన సమస్త విషయముల మీద నియంత్రణ కలిగియున్నాడు అని ఇప్పుడు మనకు తెలుసు. ప్రతి ఆశీర్వాదమునకు ఆయన ఆధారము అయ్యున్నాడు అని మనకు తెలుసు. మరియు అనుదినము మన జీవితములకు కావలసిన బలమును మనము ఎక్కడ పొందుకొనుచున్నాము అను విషయమును ఈ జ్ఞానము మార్చవలసియున్నది.

ఇప్పుడు, కొన్ని సందర్భాలలో, భూసంబంధమైన వాటిమీద కాక పరసంబంధమైన వాటిమీద దృష్టిపెట్టాలని పౌలు చెప్పినప్పుడు, పరధ్యానం లేకుండా పరలోకం చేరుకోవడం కొరకు మనం సహజ మానవ జీవనము నుండి వైదొలగాలని పౌలు ఆశించినట్లు క్రైస్తవులు అపార్థం చేసుకున్నారు. ఉదాహరణకు, కొంతమంది మధ్యకాలిక శరీరేచ్ఛానిగ్రహ సన్యాసులు ఏకాంతముగా సాధువులుగా జీవిస్తూ, సమాజము నుండి సంపూర్ణముగా దూరమైపోయేవారు. కొందరు గుహలలో లేదా స్తంభాల మీద చాలాకాలం కూర్చున్నారు. ఇంకొందరు తమ శరీరములకు హాని కలిగించుకున్నారు. ఆత్మీయంగా ఎదుగుటకు ఉత్తమమైన మార్గం భౌతిక లోకము నుండి తప్పించుకోవడమే అని వారు హృదయపూర్వకంగా భావించారు. కాని వారు పొరపాటుపడ్డారు. వాస్తవంగా, కొన్ని సందర్భాలలో, కొలస్సీలో అబద్ధ బోధకులు చేసిన తప్పులనే వారు కూడా చేశారు. సుప్రసిద్ధ విద్యావేత్త, ఇప్పుడు టుస్కీగి విశ్వవిద్యాలయంగా పిలువబడే పాఠశాల స్థాపకుడైన బుకర్. టి. వాషింగ్టన్, ఈ అమెరికన్ సామెతకు రచయితగా పేరు పొందాడు:

> ఒక వ్యక్తి గుంటలో దిగకుండా గుంటలో ఉన్న వ్యక్తిని పట్టుకోలేడు.

అనేక విధాలుగా, క్రైస్తవుల యొక్క అంతరంగ జీవితములను గూర్చి పౌలు బోధించిన మానవ సంబంధములకు వాషింగ్టన్ అనువర్తించాడు. అనగా, మన పాపపు ఆశలను అణగద్రొక్కుకొనుటకు మనము మన శక్తి అంతటిని ఉపయోగిస్తే, అప్పటికీ మనము మన పాపపు ఆశల మీద దృష్టిపెడుతున్నాము అని అర్థము. విశ్వాసులు తమ శారీరక పాపములను చంపివేయాలని పౌలు ప్రోత్సహించాడు. అయితే భూసంబంధమైన విషయములలో మనము ఒక నూతన వైఖరిని

అనువర్తించుకోవాలని మాత్రమే పౌలు చెప్పుటలేదు. మనము మన దృష్టిని భూసంబంధమైన విషయముల మీద నుండి మన ఆత్మీయ బలము మరియు శక్తికి మూలమైన పరలోకమందున్న మన రాజు మీదికి త్రిప్పాలని కూడా దీని అర్థమైయున్నది. అయితే పౌలు మనసులో ఉన్న ఆత్మ లేదా పర సంబంధమైన విషయాల దృష్ట్యా మనం ప్రపంచంలో పాల్గొనవలసిన అవసరత కూడా ఉంది. కొలస్సయులకు 3:12-16లో ఆయన మాటలు వినండి:

> ... మీరు జాలిగల మనస్సును, దయాళుత్వమును, వినయమును, సాత్వికమును, దీర్ఘశాంతమును ధరించుకొనుడి ... ప్రభువు మిమ్మును క్షమించినలాగున మీరును క్షమించుడి. వీటన్నిటిపైన పరిపూర్ణతకు అనుబంధమైన ప్రేమను ధరించుకొనుడి. క్రీస్తు అనుగ్రహించు సమాధానము మీ హృదయములలో ఏలుచుండ నియ్యుడి; ఇందుకొరకే మీరొక్క శరీరముగా పిలువబడితిరి; మరియు కృతజ్ఞులై యుండుడి ... క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి. (కొలస్సయులకు 3:12-16).

పరసంబంధమైన మనసు అంటే మనం భూలోకములో ఉండగనే ఆయన ఆశీర్వాదములు పొందుకొని, ఆయనవలె మరిఎక్కువగా మారుటకు పరలోకముకు ఆరోహణమైన, క్రీస్తు మీద మనసు పెట్టుట అని అర్థం. పౌలు పరసంబంధమైన లేక ఆత్మీయ అని పిలచే విషయాలను గమనించండి. వాటిలో ఎక్కువ భాగం సంకర్షణా సద్గుణాలు, ప్రధమంగా — మరియు కొన్ని సందర్భాలలో — ఇతర ప్రజల యెడల వ్యక్తపరచే సద్గుణాలు అయ్యున్నవి, అవేవనగా, సామాజిక నేపథ్యములో కనికరం, దయ, విధేయత, నమ్రత, సహనం, క్షమాపణ, ప్రేమ మరియు సమాధానం. ఈ సద్గుణాలను ప్రస్తుత ప్రపంచంలో పాలుపొందే జీవితం లేకుండా అభ్యసించలేము.

మరియు వాస్తవంగా చెప్పాలంటే, కొలస్సయులకు 3:16-4:6లో, భూసంబంధమైన సంబంధాలలో ఈ సద్గుణాలను విశ్వాసులు ఏ విధంగా అన్వయించాలో పౌలు అనేక మార్గాలలో వివరించాడు. ఉదాహరణకు, సంగీతములతోను కీర్తనలతోను ఆత్మసంబంధమైన పద్యములతోను ఒకనికి ఒకడు బోధించుచు, బుద్ధి చెప్పుకోవాలని అతడు వ్రాశాడు. భార్యలు తమ భర్తలకు విధేయులైయుండాలని చెప్పాడు, మరియు భర్తలు తమ భార్యలను ప్రేమించాలని చెప్పాడు. పిల్లలు తమ తల్లిదండ్రుల మాట వినాలని చెప్పాడు, మరియు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించాలని చెప్పాడు. దాసులు విధేయులై ఫలభరితంగా ఉండాలని ఆయన ఉపదేశించాడు మరియు మనందరికీ యజమానుడుగా ఉన్న యేసు ఆయన సంఘము యెడల ప్రవర్తించునట్లే యజమానులు కూడా తమ దాసుల యెడల ప్రవర్తించాలని ఉపదేశించాడు. అతడు సువార్త ప్రకటించునప్పుడు దేవుడు అతనిని బలపరచునట్లు ప్రార్థించుమని కోరాడు. సువార్త ప్రకటించే అవకాశాలు వచ్చినప్పుడు కొలస్సయులు శ్రద్ధగా మరియు తెలివిగా ఉండాలని అతడు ఆదేశించాడు. ఈ సూచనలన్నీ ఆత్మీయ లేదా పరసంబంధమైన విషయాలకు

సంబంధించినవి. మరియు ఇంకా అవి ప్రస్తుత ప్రపంచంలో చురుకైన ప్రమేయం ద్వారా మాత్రమే నిర్వహించబడతాయి.

పౌలు దృష్టిలో, పరసంబంధమైన లేక ఆత్మీయ మనస్సు కలిగియుండుట అంటే ప్రస్తుతము పరలోకము ఎంత అద్భుతముగా ఉన్నదో ధ్యానించుట, మరియు పరలోకములో పాలించుచున్న మన రాజైన క్రీస్తు వైపుకు మన జీవితములన్నిటిని త్రిప్పుట అయ్యున్నది. ఇది కేవలం బాహ్య ప్రవర్తనల మీద దృష్టిపెట్టుట మాత్రమేగాక, సత్క్రియలు చేయుటకు క్రీస్తు మనలో పని చేయు విధానము మీద కూడా దృష్టిపెట్టుట అయ్యున్నది. అనగా ఇతరులను ప్రేమించడం, క్షమించడం, దయ, కనికరం చూపించడం, మరియు విధేయత చూపడం అయ్యున్నది. కొలస్సయులకు వ్రాసిన పత్రిక మొదటి శతాబ్దములోని కొలస్సయులకు పిలుపునిచ్చినట్లే, క్రీస్తును మన రాజుగా గౌరవించుటకు, పరలోకములో ఉన్న విధముగా ఇప్పుడు, ఇక్కడ, భూమి మీద దేవుని రాజ్యమును నిర్మించుటకు నేడు మనకు పిలుపునిస్తుంది.

## ముగింపు

ఈ పాఠంలో అపొస్తలుడైన పౌలును మరియు కొలస్సీ విశ్వాసులతో ఆయన అనుబంధమును మనం క్షుణ్ణంగా పరిశీలించాము. పౌలు కొలస్సయులకు వ్రాసిన పత్రిక యొక్క నేపథ్యమును, అదే విధంగా దాని యొక్క ఆకృతి మరియు విషయ సూచికను మనం పరిశీలించాము. చివరిగా, పౌలు కొలస్సయులకు చేసిన బోధనల యొక్క ఆధునిక అనువర్తనమును చేయగల కొన్ని మార్గములను మనము చర్చించాము.

పౌలు కొలస్సయులకు వ్రాసిన పత్రికలో నేడు మనకు చాలా ముఖ్యమైన పాఠములు ఉన్నాయి. ఇది క్రీస్తు యొక్క శ్రేష్ఠత్వమును గూర్చి మరియు అపొస్తలులను గూర్చి మరియు వారి బోధన పట్ల మనకున్న ఆసక్తిని గూర్చి బోధిస్తుంది. దేవుని రాజ్యములో మన పాత్రను గూర్చి మరియు ఇప్పుడు మనం అనుభవించుచున్న రక్షణానందమును గూర్చి ఇది వివరిస్తుంది. మరియు పరలోకంలో పాలుపొందే ప్రజలుగా మరియు పరలోక విలువలను భువికి తీసుకురావడానికి పనిచేసే వ్యక్తులుగా ఆత్మీయ వైఖరితో జీవించమని ఇది మనలను ప్రోత్సహిస్తుంది. మన క్రైస్తవ జీవితములలో మనము ముందుకు కొనసాగుచుండగా, ఈ పత్రికలో పౌలు బోధించిన పాఠములను జ్ఞాపకము చేసుకొనుట పరలోకములోని గొప్ప రాజైన యేసును ఘనపరచునట్లు మనలను నడిపిస్తుంది. మరియు ఈ లోకములో ఆయన ద్వారా మరియు ఆయనయందు నివసించుటకుగాను మనలో ఒక లోతైన పునరుద్ధరణ జరుగుతుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిల్ ను thirdmill.org నందు సందర్శించండి.